# ప్రజాశక్తి

ఆదివారం 17 సెప్టెంబర్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

# ఎవరెక్కడ ?

- పొత్తులతో టిడిపి, జనసేనలో చర్చ
- ఇరుపార్టీల్లో పెరిగిన ఆశావహులు
- పంచకర్లకు పెందుర్తి కష్టమే

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

వచ్చే సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీ చేయబోతున్నామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన ప్రకటనతో ఎవరెక్కడ నుంచి పోటీ చేస్తారన్న చర్చ ఆ రెండు పార్టీల్లో ప్రారంభమైంది. అసెంబ్లీ నియోజకర్గాల్లో ఈ రెండు పార్టీల ప్రథమ శ్రేణి నాయకులు తమ పార్టీకి కేటాయిస్తారంటే, తమ పార్టీకి సీటు కేటాయిస్తారంటూ పార్టీ శ్రేణులకు చెప్పుకుంటున్నారు. ఎన్నికల నాటికి క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తల కలయిక ఎలా వుండబోతుందోగానీ వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఔత్సాహికుల్లో మాత్రం ఆందోళన ప్రారంభమైంది. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసిన వారిలో కొందరు వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడానికి కింది నుంచి ఏర్పాట్లు చేసుకుంటూనే సీటు కోసం గట్టి ప్రయత్నాలు ఆరంభించారు. సీటు కోసం మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు రెండు పార్టీలు మారారు. అనకాపల్లి, వి.మాడుగుల, చోడవరం నియోజకవర్గాల్లో టిడిపి నుంచి పోటీ చేయాలనుకునే నాయకులు ఇద్దరి నుంచి ముగ్గురు వున్నారు. దీనిపై కొద్ది రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశముందని ఆ పార్టీ నాయకులు భావిస్తుండగా తాజా పొత్తు ప్రకటన వీరిలో కాస్త ఆందోళనకు గురిజేసినట్లయింది.

జిల్లాలో యలమంచిలి నుంచి గత ఎన్నికల్లో జనసేన తరుపున పోటీచేసి ఓటమిపాలైన సుందరపు విజయకుమార్ వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. టిడిపి నుంచి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ప్రగఢ నాగేశ్వరరావు సిద్ధమవుతున్నారు. వచ్చే ఎన్నికల్లో నాగేశ్వరరావు పోటీ చేస్తారన్న సంకేతాలు గతంలో జరిగిన పార్టీ సమీక్షా సమావేశంలో చంద్రబాబు స్పష్టంగా ఇచ్చారు. ఆ ఉత్సాహంతో నాగేశ్వరరావు పనిచేస్తున్నారు. పొత్తులో యలమంచిలి జనసేనకు కేటాయిస్తారని విజయకుమార్ ఆశిస్తున్నారు. గత ఎన్నికల్లో టిడిపి తరుపున యలమంచిలి నుంచి పోటీచేసి ఓటమిపాలైన పంచకర్ల రమేష్‌బాబు వచ్చే ఎన్నికల్లో పెందుర్తి నుంచి పోటీ చేయాలన్న ఆలోచనతో వైసిపిలో చేరి కొద్ది కాలం పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. ఆయనకు సీటు గ్యారెంటీ లేకపోవడంతో జనసేనలో చేరారు. ఆ పార్టీ నుంచి కూడా ఆయనకు స్పష్టమైన హామీ లభించనప్పటికీ పెందుర్తి నుంచి పోటీ చేస్తానన్న సంకేతాలు ఇస్తున్నారు. గతంలో ప్రజారాజ్యం పార్టీ నుంచి గెలుపొందిన రమేష్‌బాబుకు ఈ నియోజకవర్గంలో సంబంధాలున్నాయి. ఈ సంబంధాలు, సామాజిక తరగతిని దృష్టిలో పెట్టుకొని పెందుర్తి నుంచి పోటీ చేయాలన్న ప్రయత్నంలో వున్నారు. జనసేన పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తమ్మిరెడ్డి శివశంకర్ కూడా పోటీచేయాలన్న ఆలోచనలో వున్నారు. ఇదిలావుంటే టిడిపి నుంచి ఆ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మిగతా 2లో..

నృత్యాలతో ఆకట్టుకున్న కళాకారులు

## వైశాఖి నృత్యోత్సవం.. అదరహో

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యాన కళాభారతి ఆడిటోరియంలో జరుగుతున్న మూడు రోజుల వైశాఖి నృత్యోత్సవ్ అదరహో అనిపిస్తోంది. రెండో రోజైన శనివారం సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో పేరిణి, కూచిపూడి, భరతనాట్యం, సంబల్‌పురి ప్రదర్శనలు దేనికవే తన విశిష్టత చాటుకున్నాయి. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, ద డ్యాన్స్ ఇండియా ఆంగ్ల మాసపత్రిక సంపాదకులు బత్తిన రంగ విక్రమ్ కుమార్ (గౌడ్) నిర్దేశకత్వంలో అత్యంత క్రమశిక్షణగా ఈ ఉత్సవ ప్రదర్శనలు జరుగుతున్నాయి.

మహిళా కళాకారిణుల అభినయం

## క్రికెట్ స్టేడియంలో పనులు వేగవంతం

వార్త 3లో..

## దళితుల భూములకు రక్షణ కల్పించండి

వార్త 4లో..

## ఉక్కు రక్షణ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

వార్త 5లో..

భారీగా హాజరైన మున్సిపల్ కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న నూకరాజు

## జివిఎంసి కార్మికుల సమ్మె సక్సెస్

సమస్యలు పరిష్కరిస్తామని అధికారుల హామీ వార్త మెయిన్‌లో..

## బాబు అవినీతి డొంక కదలక మానదు : అమర్‌నాథ్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : చంద్రబాబు చేసిన నేరాలలో తీగ మాత్రమే దొరికిందని, ఇక ఆయన అవినీతి డొంక కదలక మానదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. బాబు స్కిల్ డెవలపమెంట్ సెంటర్ పెట్టాడా ? పెట్టినట్టు రుజువు చేస్తే రాజీనామా చేస్తా అని సవాలు విసిరారు. శనివారం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అవినీతి మీద చర్చకు రావాలని లోకేష్ పిలవడం హాస్యాస్పందంగా ఉందన్నారు. ఇడి, ఐటి, సిఐడి అధికారులు విచారణకు రావాలని లోకేష్‌ను పిలుస్తుంటే, దాని గురించి మాట్లాడకుండా సిఎం జగన్మోహన్ రెడ్డిని చర్చకు పిలవడం విడ్డూరంగా ఉందన్నారు. తన స్థాయి తెలుసుకుని మాట్లాడి ఉంటే బాగుంటుందని హితవు పలికారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో లోకేష్ పాత్ర బయట పెట్టడానికే దర్యాప్తు సంస్థలు ఆయనను పిలుస్తున్నాయని తెలిపారు. చంద్రబాబు, ఆయన తోడు దొంగలు చెబుతున్న కథనాలను సీమెన్స్ యాజమాన్యం కొట్టిపారేసిందని, తమకు ఎక్కడా గ్రాంట్ ఇచ్చే ప్రాజెక్టులు మిగతా 2లో..

## పలు రైళ్ల రద్దు, దారి మళ్లింపు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్‌లో భద్రతా పనుల కారణంగా పలు రైళ్లను రద్దు చేశారు. 07466 రాజమండ్రి - విశాఖపట్నం ప్యాసింజర్, 07467 విశాఖపట్నం - రాజమండ్రి ప్యాసింజర్ ప్రత్యేక రైలు, 17239 గుంటూరు - విశాఖపట్నం సింహాద్రి ఎక్స్‌ప్రెస్, 17243 గుంటూరు - రాయగడ ఎక్స్‌ప్రెస్, 17219 మచిలీపట్నం - విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్‌లను సెప్టెంబర్ 18 నుంచి 24 వరకు రద్దు చేశారు. 17240 విశాఖపట్నం - గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్, 17244 రాయగడ -గుంటూరు ఎక్స్‌ప్రెస్, 17220 విశాఖపట్నం - మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌లను సెప్టెంబర్ 19 నుంచి 25 వరకు రద్దు చేశారు. అదేవిధంగా 22701 విశాఖపట్నం - విజయవాడ ఉదయ్ ఎక్స్‌ప్రెస్, 22702 విజయవాడ - విశాఖపట్నం ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 18, 19, 20, 22, 23 తేదీలలో రద్దు చేశారు.

### దారి మళ్లిన రైళ్లు ఇవే..

13351 ధన్‌బాద్ - అలెప్పీ బొకారో ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 17 నుంచి 22 వరకు, 12889 టాటానగర్ - ఎస్ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 22న, 18111 టాటా - యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 21న, 12835 హతియా - ఎస్ఎంవి.బెంగళూరు ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 17 నుంచి 19 వరకు, 12376 జసిదిహ్ - తాంబరం ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 20న, 22837 హతియా - ఎర్నాకులం ఎసి ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 18న సాధారణ మార్గం నిడదవోలు -ఏలూరు - విజయవాడ మీదుగా కాకుండా నిడదవోలు - భీమవరం టౌన్ -గుడివాడ - విజయవాడ మీదుగా దారి మళ్లించిన మార్గంలో నడుస్తాయి. ప్రజలు ఈ మార్పులను గమనించి తదనుగుణంగా వ్యవహరించాలని రైల్వే శాఖ అధికారులు అభ్యర్థించారు.

## మొదటి పేజీ తరువాయి..

### ఎవరెక్కడ ?

మూర్తిని కాదని ఆ సీటు జనసేనకు కేటాయించే అవకాశంలేదని ఆ పార్టీ శ్రేణులు కుండబద్దలుగొట్టినట్లు చెబుతున్నాయి. ఇదే జరిగితే పంచకర్ల, శివశంకర్ ఎక్కడ నుంచి పోటీచేస్తారన్న చర్చ జరుగుతోంది.

పాయకరావుపేట నుంచి గత ఎన్నికల్లో టిడిపి తరుపున డాక్టర్ బంగారయ్య పోటీచేసి ఓడిపోయారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత పోటీచేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇక్కడ నుంచి జనసేన నుంచి శివదత్తు పోటీచేయాలని ప్రయత్నిస్తున్నారు. నర్సీపట్నం నుంచి జనసేన తరపున రాజాన వీరసూర్య చంద్ర పోటీచేయాలని ప్రయత్నిస్తున్నా మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సిహెచ్.అయ్యన్నపాత్రుడుకు కేటాయించనున్నారు. చోడవరం నుంచి గతంలో జనసేన నుంచి పోటీ చేసిన పివిఎస్ఎన్.రాజు వచ్చే ఎన్నికల్లో పోటీచేయాలని చూస్తున్నారు. ఇక్కడ టిడిపి నుంచి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు పోటీపడుతున్నారు. మాడుగుల నుంచి జనసేన తరుపున పోటీ చేయాలని సయ్యపురెడ్డి కృష్ణ ఒకవైపు ప్రయత్నిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో టిడిపి నుంచి మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, పివిజి.కుమార్, పైలా ప్రసాదరావు పోటీపడుతున్నారు. అనకాపల్లిలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు టిడిపి నుంచి పోటీచేయాలని ప్రయత్నిస్తుండగా, జనసేన నుంచి పరుచూరి భాస్కరరావు పోటీ చేయాలన్న యోచనలో వున్నారు.

### బాబు అవినీతి డొంక కదలక మానదు : అమర్‌నాథ్

లేవని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కే నేరుగా చెప్పిందని అమర్‌నాథ్ తెలిపారు. పవన్ నిర్ణయంతో జనసైనికులు జెండా కూలీలుగానే మిగిలిపోనున్నారని వ్యాఖ్యానించారు.

## ఇదేం పోకడ..!

**ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో**

'దూరదృష్టి లేనిచోట ప్రజలు నాశనమవుతారు' అనేది పాత గ్రంథాల్లోని మాట. 'సహనం గొప్ప ప్రార్థనతో సమానం' అంటాడు తథాగతుడు బుద్ధుడు. వ్యక్తి పూజతో హృదయాలు నిండిపోతే మహ నీయుల 'విజన్' గురించిన చర్చ సోదిలో కూడా ఉండదనడానికి తాజాగా విశాఖలో నడుస్తోన్న 'గుడుల రాజకీయం' ప్రత్యక్ష తార్కాణం

**ప్రజా సమస్యల అజెండా గాలికి..**

ఏ సంస్కృతికి వీరు వారసులు.. గుడి గంటలు మార్మోగిస్తున్న వీరెవరు ? ప్రజానీకానికి ఏం సందేశం ఇవ్వదలచుకున్నారు ? ఇవన్నీ తాజా రాజకీయ పరిస్థితుల్లో సామాన్యులు కూర్చొనే పలుచోట్ల చర్చనీయాంశంగా మారాయి. పెట్టుబడిదారీ, భూస్వామ్య పాలకుల ఏలుబడిలో ప్రజల వాస్తవ సమస్యలు కనీస స్థాయిలో కూడా వెలుగులోకి రాకుండా సనాతన సంప్రదాయాల వైపు తీసుకెళ్లే ప్రయత్నాల్లో ప్రధాన పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయనడానికి తాజాగా టిడిపి నేతృత్వంలో జరుగుతున్న తంతు తీరు పట్టిచూపుతోంది. ప్రజా జీవితంలో ఉండే నేతలెవరైనా ప్రజా సమస్యలను అజెండా చేయగలగాలి. కేవలం తమ పార్టీ సొంత ప్రయోజనాల కోసం మాత్రమే జెండా పట్టుకుని రోడ్డెక్కితే ప్రజా సమస్యలు అజెండా అవుతాయా ?. విశాఖ కేంద్రంగా స్టీల్‌ప్లాంట్ కార్మికులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై 947 రోజులుగా ప్రైవేటీకరణ ఆపాలని పోరాడుతున్నారు. నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం తీవ్ర ఆవేదనతో ఉన్నారు. విద్యుత్ సంస్కరణలతో కేంద్రంలోని

బిజెపి రాష్ట్రం నడ్డివిరడంతో ఛార్జీలు విపరీతంగా పెరిగి జనం అవస్థలు పడుతున్న సందర్భంలో పార్టీ వ్యక్తిగత అజెండాకే ప్రధాన తెలుగుదేశం పార్టీ పరిమితం కావడం పలు తరగతుల విమర్శలకు తావిస్తోంది. చట్టం పరిధిలోని నేరం, శిక్ష, జైలు, న్యాయం, అన్యాయం ఇవన్నీ ఒక దశ దాటాక రోడ్డుపై తేలే విషయాలా? అంటూ మేధావులు సైతం పెదవి విరుస్తున్నారు.

**బాబు ఆరోగ్యం, త్వరగా విడుదల కోసం..**

స్కిల్ డవలప్‌మెంట్ కేసులో రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్లిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని, ఆయన త్వరగా జైలు నుంచి బయటకు విడుదల కావాలని కోరుతూ టిడిపి అగ్రనేతలు మొదలు కొని దిగువ శ్రేణి కార్యకర్తలు, నాయకులు సైతం గుడులకెళ్లి మొక్కులు చెల్లించడం పెద్ద క్రతువును తలపించింది. నగరంలోని ప్రధాన గుడులన్నిటా ప్రత్యక్షమవుతున్న దృశ్యాలే దీనికి తార్కాణం. ఏ కార్తీక మాసానో, సంక్రాంతి పర్వదినానో, వినాయక చవితి రోజునో, జాతర్ల సందర్భంగానో గుడులన్నీ భక్తులతో కిటకిటలాడడం చూస్తాం. తాజాగా తెలుగుదేశం నేతలు చంద్రబాబు కోసం గుడుల బాట పట్టారు. టెంకాయలు కొట్టారు. దీంతో సంపత్ వినాయక గుడి, కనకమహాలక్ష్మి టెంపుల్, పోలమాంబ, చిన్నా చితకా గుడులన్నింటా పచ్చ చొక్కాల వారే దర్శనమిచ్చారు. అమ్మవారికి మొక్కులు చెల్లించే క్రమంలో మహిళలు ఏ విధమైన వేషధారణలతో తలపై కుండలు పెట్టుకుని రోడ్లపైకి తరలి వస్తారో తెలుగు మహిళలను కూడా ఆ పార్టీ నేతలు ఆ విధంగానే చంద్రబాబు విడుదల కోసం రోడ్డెక్కించడం నవ్వులపాలవుతోంది. గుడుల వద్దకు చేరిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణలకు దిగడం విమర్శలకు తావిచ్చింది.

### అక్రిడిటేషన్ కార్డులకు మరో అవకాశం

**ప్రజాశక్తి - కలెక్టరేట్ :** వివిధ మీడియా సంస్థల్లో పనిచేసే వారంతా అక్రిడిటేషన్ కార్డు కోసం ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతవరకు మూడుసార్లు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశాలు నిర్వహించి కార్డులు మంజూరు చేశామని, ఇదే చివరి అవకాశమని పేర్కొన్నారు. అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీంకు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

### 'ఆరోపణలు తగవు'

**ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ :** ఆంధ్ర యూనివర్సిటీలో తనపై వస్తున్న ఆరోపణలను హిందీ విభాగాధిపతి ఎన్.సత్యనారాయణ ఖండించారు. శనివారం ఉదయం ఆంధ్ర యూనివర్సిటీ హిందీ విభాగంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో యూనివర్సిటీలో పిహెచ్‌డి సీట్లు అమ్ముకుంటున్నారని తాను మాట్లాడినట్టు కొందరు కరపత్రాలు వేసి ప్రచారం చేస్తున్నారని, దీనిని తాను పూర్తిగా ఖండిస్తున్నానని తెలిపారు. తనపై గతంలో వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలు కూడా అవాస్తవమని చెప్పారు.

### సృజనవాణి స్కాలర్ షిప్‌లకు దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాశక్తి - కలెక్టరేట్ :** సృజన వాణి స్వచ్ఛంద సంస్థ చెగ్ ఇండియా కంపెనీ సిఎస్ఆర్ ద్వారా ఏటా అందిస్తున్న విధంగానే ఈసారీ ప్రతిభగల పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందజేస్తోందని సంస్థ స్కాలర్ షిప్ ప్రతినిధి శ్రీకాంత్ తెలిపారు. శనివారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా వలే ఈసారీ 250 మందికి పైగా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 7989947349, 9618074436 నెంబర్లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

### ఆత్మ గౌరవ సభకు అనుమతి ఇవ్వాలి

**ప్రజాశక్తి - కలెక్టరేట్ :** వైసిపి ప్రభుత్వంలో అధికారులు ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని తెలుగుశక్తి అధ్యక్షుడు బివి.రామ్ ఆరోపించారు. రామకష్ణ బీచ్‌లో ఆదివారం సాయంత్రం ఆత్మగౌరవ సభ పేరిట నిర్వహించే బహిరంగ సభకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్‌ను కలెక్టరేట్‌లో కలిసి వినతి పత్రం సమర్పించారు.

### వాల్తేర్ డివిజన్‌లో స్వచ్ఛత అభియాన్ ప్రారంభం

**ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ :** వాల్తేరు రైల్వే డివిజన్‌లో స్వచ్ఛత అభియాన్ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. అక్టోబర్ 2 వరకూ ఈ కార్యక్రమం సాగనుంది. తొలిరోజున డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్, ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ మంజు శ్రీ ప్రసాద్ ఆధ్వర్యంలో బీచ్ రోడ్డులో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎడిఆర్ఎం (ఆపరేషన్స్) మనోజ్ కుమార్ సాహూ, ఎడిఆర్ఎం (ఇన్‌ఫ్రా) సుధీర్ కుమార్ గుప్తా, సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్, ఎన్విరాన్‌మెంట్ కమ్ హౌస్ కీపింగ్ మేనేజ్‌మెంట్ హెడ్ ఎస్‌కె.పాత్ర పాత్ర పాల్గొన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, రాయగడ, కోరాపుట్, జగదల్‌పూర్, కిరండూల్, అరకు, సింహాచలం, దువ్వాడ, అరకు, ఎలక్ట్రిక్ లోకో షెడ్, డీజిల్ లోకోషెడ్, కోచ్ కేర్ సెంటర్ తదితర యూనిట్లలోనూ స్వచ్ఛతా ప్రతిజ్ఞ నిర్వహించారు.


**మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**E.P.No.15/2022 in Dispute No. 246/2020**

**బిట్వీన్:**
మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ అనకాపల్లి బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ ఫోర్‌మేన్/బాంచ్రి మేనేజర్ . . . వాది
**అండ్:**
షేక్ రఫీ మరియు 3 Others . . . ప్రతివాదులు

**దావా నోటీసు**

**TO:**
**JDr No. 4: Mr.** కోశాన వెంకట్రావు, తండ్రి అప్పలస్వామి, వయస్సు 53 సం॥లు **W/as.** రికార్డ్ అసిస్టెంట్, **E.No. 8109** డిపార్టుమెంట్ ఆఫ్ మెరైన్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, ఆంధ్రాయూనివర్సిటీ, విశాఖపట్నం-530003.
**R/at.** డోనెం. 9-9-57, నియర్ కళాభారతి, మంగాపురంకోలనీ, విశాఖపట్నం-17.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా వాది తనకు రావలసిన బాకీ రూ.1,78,068/-లు రాబట్టు నిమిత్తం పై నెంబరు దావా దాఖలు చేసినందున శ్రీ కోర్టు వారు పంపిన నోటీసులు అందుకోనందున సదరు కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **29-09-2023వ తేదీకి** వాయిదా వేసివున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేక మీ తరుపున వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమునందు పై దావా తీర్మానించబడును.

(By Order of the Prl. Junior Civil Judge at Anakapalli
**B.V.R.JOGA RAO**
Advocate for DHR Company, Anakapalle.
Anakapalle
Dt. 17-9-2023

**మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**E.P. 56/2022 O.S. 174/2018**

**బిట్వీన్:**
పులవర్తి సన్యాసిరాజు . . . DHR / వాది
**అండ్:** 1. శీరంశెట్టి భాస్కరావు
2. శీరంశెట్టి శివ . . . JDRs / ప్రతివాదులు

**వేలం ప్రకటన**

ప్రతివాదులపై, వాది పొందిన ఒ.ఎస్. 174/2018 దావా డిక్రీ బాకీ వసూలు నిమిత్తము నిమిత్తము, ప్రతివాదుల యొక్క ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని కోర్టు వారు **తే: 29-9-2023ది ఉదయం 10-30 గం॥ల** నుండి వేలం వేయుదురు. వలయు వారు పై తేదీన వేలంలో పాల్గొని పాడుకొనవలెను.

**షెడ్యూలు ఆస్థి వివరం**

Visakhapatnam Dist, Present Anakapalli District, Anakapalli sub registrar, Anakapalli Mandal Kottapeta Veedi Southerm Side bearing Survey No. 152/3 and its Asst. No. 1143, D.No. 7-32 (7-59) Naadu Dhaba House Bounded as follows:
East : Joint wall belongs to this Property and House of Siramsetti Appala Naidu
South : Dhaba House belong to Ravi Demudu
West: Joint wall belongs to this Property and House of Siramsetti Gangamma
North : Rasta
Extent : East to West : 14 Feet
North to South : 28 Feet
DHr Value : 8,00,000/-
Market Value : **6,06,450/-**

**KELAM CHANDRA SEKHAR**
Advocate for the D.Hr, Anakapalli

**మహారాజశ్రీ 6వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, విశాఖపట్నం.**
**E.P. 223/2022 in O.S. 2053/2014**

**బిట్వీన్:**
బొబ్బిలి చంద్రరావు . . . D.Hr. / వాది
**అండ్:**
బురద అప్పారావు . . . J.Dr / ప్రతివాది

**నోటీసు**

**To,**
**J.Dr:** బురద అప్పారావు, తండ్రి అచ్చున్న, డో.నెం. 34-6-2, రేసావీధి, జ్ఞానాపురం, విశాఖపట్నం.

యిందుమూలంగా తెలియజేయునది ఏమనగా యిందులో J.Drగా మీపై డిక్రీ అమలు పిటిషను వాజ్యము జరుగుచున్నది. సదరు డిక్రీ అమలు వాజ్యం నెం. E.P.223/2022 in O.S.2053/2014గా నమోదు అయి సదరు వ్యాజ్యం నందు మీ హాజరుకై తేది:22-09-2023కి వాయిదా అయివున్నది. కావున పై కోర్టు ఉత్తర్వులు మేరకు **తే:22-09-2023న సమయం ఉదయం 10-30 ని॥లకు** మీరు గాని, మీ తరుపున న్యాయవాది గాని పైన తెలిపిన కోర్టునకు హాజరుకావలసి యున్నది. హాజరు కాని యెడల మీకు పరోక్షముగా కోర్టు వారు తీర్పు చెప్పుదురని తెలియజేయడమైనది.

(By Order of the Hon'ble Court)
**RAGHUPATRUNI MADHU SUDAN RAO**
Advocate, Visakhapatnam

**IN THE HONOURABLE COURT OF THE IInd ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S.1828/2022**

**Between:**
Lakshmi Finance Private Limited, Rep.by its special power of Attorney, Kondra Anand ... Plaintiff
**And:**
Universal Mining Corporation, Rep by its Proprietor Mangi Ajay Kumar & another ... Defendants

**NOTICE**

**To,**
**D-1:** Universal Mining Corporation, Rep by its Proprietor Mangi Ajay Kumar, S/o M.Subash (L), Aadhar No.661463646325, Hindu, aged 53 years, D.No.30-15-194, Dabagardens, Main Road, Visakhapatnam -530020.
**D-2:** Kammula Srikanth S/o Vijay Bhaskar, Aadhar No.331288458843, Hindu, aged 43 years, D.No.70-7-2, Flat No.203, Vyshnavi Residency, Road No-2, Siddhartha Nagar, near: MP House, Kakinada, East Godavari (Dist) -533003

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other relief's and the suit stands posted to **10-10-2023** for your appearance. You are hereby required to appear before the Honourable court either in person or through duly instructed Advocate on **10-10-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, ex-parte as per law.

(By Order of the Honourable Court)
**TULALA VENKATESWARA RAO**
**KURUMUJI KOTESWARA RAO**
ADVOCATES,
VISAKHAPATNAM-530002
CELL NO.9985747149

**పాస్‌పోర్టు పోయినది**

నేను **బొల్లం కుమార్‌స్వామి తండ్రి నాగేశ్వరరావు** మాడుగుల గ్రామస్తుడు నాయొక్క పాస్‌పోర్టు నెం : **S1593418** (issue Date 23-05-2018) మరియు (Expiry Date 23-05-2028) తేదిన 04-09-2023 విశాఖపట్నం ఎన్.ఎ.డి. మీదుగా మా గ్రామము అయిన వి.మాడుగులకు బస్సు ప్రయాణము చేస్తుండగా మధ్యలో పోయినది. కావున తదుపరి వెంటనే స్పందించిన వెతికినా ఎక్కడ దొరకలేదు. కాబట్టి యావన్‌మందికి ఈ పత్రిక ముఖంగా కోరుతున్నాను. నా పోస్‌పోర్ట్ ఎవరికైనా దొరికినచో ఈక్రింది నెంబర్‌కు సంప్రదించి తెలియజేయవలసిందిగా కోరుచున్నాము.

**బొల్లం కుమార్‌స్వామి**
**తండ్రి నాగేశ్వరరావు, మాడుగుల**
**సెల్ : 6300776554**

**IN THE HONOURABLE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE NARSIPATNAM**
**O.S. 94 /2022**

**Between:**
Adigarla Bhaskararao . . . Plaintiff
**And:**
Ankamreddi Krishna Murthy & another . . . Defendants
**To:**
**D-2:** Ankamreddi Venkata Satyanarayana & Satyanarayana, S/o. Krishnamurthy, Business, R/o. Peda Jaggampeta Village, Nathavaram Mandal, Ankapalli District.

**NOTICE**

Please take noitce that the above numbered suit is posted to **25-09-2023** for your appearance. Hence, you are hereby directed to attend Prinicipal Junior Civil Judges Court, Narsipatnam on **25-09-2023 at 10-30 A.M.** Failing which, you will be called absent and set Exparte. The matter will be decided in your absence.

By Order of the Court
**POKKUNURI NARASIMHAM**
Advocate for Plaintiff
Behind Old Municipal Office, Narsipatnam, Anakapalli Dist.
Cell : 9440857567
Narsipatnam,
Dt :17-9-23

**CPC or 21 R54 ప్రకారం EP నోటీసు**
**మహారాజశ్రీ చోడవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**E.P. 91/2018 O.S.51/2015**

విస్సారపు రమణమ్మ . . . D.Hr.
బాదపూడి మత్స్యరాజు . . . J.Dr.

**నోటీసు**

**To:**
**J.Dr:** బాదపూడి మత్స్యరాజు, తండ్రి పోతురాజు, సా॥మాడుగుల గ్రామం, వి.మాడుగుల మండలం, అనకాపల్లి జిల్లా.

పై నెంబరు అమలు బాకీ రాబట్టే నిమిత్తం మీ పై పై కోర్టులో అమలు షెడ్యూలు దాఖల ఆస్థికి వేలం వేయమని పై నెంబరు అమలు దాఖలు చేయగా, సదరు పై నెంబరు అమలు పిటిషన్ను పై కోర్టు వారు **2023వ సంవత్సరం అక్టోబర్ నెల 10వ తేదీని** యిందు విషయమై నీకు ఆక్షేపణలున్న ఉదయం పది గంటలకు ఖద్దున గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరయి కోర్టు వారితో మనవి చేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మాణము చేయుదురని తెలియజేయడమైనది.

**ఎం.ఈశ్వరరావు**
D.Hr.తరపు అడ్వకేట్,
గాదిరాయి, చోడవరం

**IN THE COURT OF HONOURABLE IInd ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S.1563 /2021**

**Between:**
Sri Alla Venkata Satya prasad ... Plaintiff
**And:**
Smt Pragada Sai Sudha and 6 others . . . Defendants

**SUIT SUMMONS**

To
1. M/s Surabhi Builders, Represented by Surabhi Appala Satya Vara Prasad S/o. Late Trimurthyrao, D.No.49-34-24/D, Akkayyapalem, Visakhapatnam.
2. Sri Surabhi Appala Satya Vara Prasad S/o. Trimurthyrao, D.No. 49-39-9/1, GF-1, Sai Kuteer, Akkayyapalem, Visakhapatnam.
3. Smt Surabhi Subashini W/o Appala Satya Varaprasad, D.No.49-39-9/1, GE-1, Sai Kuteer, Akkayyapalem, Visakhapatnam.
4. Sri Boddu Nagendra Prasad S/o late Paparao, D.No.49-39-16, NGGOS Colony, Akkayyapalem Visakhapatnam.

Whereas the above-named plaintiff instituted the above suit for recovery of amount and you are shown as defendants No.2,3,4 and 6 respectively and the suit stands posted to 22-09-2023 for your appearance. Therefore, you are hereby called upon to appear before the above named Honourable Court on **22-09-2023 at 10-30 A.M.** either personally or through an Advocate or Agent along with documents to answer the claim of plaintiff and to prove your case. Failing which the suit will be heard in your absence.

ORDER OF HONOURABLE IInd ADDITIONAL JUNIOR CIVIL JUDGE VISAKAHPATNAM

**B. KRISHNARAO NAIDU** Advocate,
D.No.11-5-1, Ramnagar, Visakhapatnam
Cell: 9700034449
Visakhapatnam,
Dt :16-9-2023

## చిరస్మరణీయుడు పోతిన

ప్రజాశక్తి -మధురవాడ : తుది శ్వాసవరకు ప్రజల సమస్యలపై పోరాడిన నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పోతిన సన్యాసిరావు చిరస్మరణీయుడని పలువురు నాయకులు కొనియాడారు. మధురవాడ సిపిఐ కార్యాలయంలో పోతిన 39వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, మధురవాడ ప్రాంతంలో విద్య, వైద్యం, రహదారులు తదితర మౌళిక సౌకర్యాల కోసం కృషి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. స్వాతీ సొసైటీ స్థాపించి వందలాది మందికి ఉపాధి కల్పించారన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాతీ అధ్యక్ష కార్యదర్శులు పిల్ల అప్పన్న, వాండ్రాసి రవికుమార్, నగరాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ పి.సుజాత, పి.సత్యనారాయణ, టిడిపి నాయకులు గొల్లంగి ఆనందబాబు, దాసరి శ్రీనివాస్, ఎన్.సూర్యప్రకాష్, నమ్మి నర్సింహులు, సిపిఐ ఏరియా కార్యదర్శి వి.సత్యనారాయణ, ఎమ్‌డి.బేగం, పి.కాంతమ్మ పాల్గొన్నారు.

## స్కేళ్లు పంపిణీ

ప్రజాశక్తి -భీమునిపట్నం : ప్లాస్టిక్ నిషేధం నేపథ్యంలో స్థానిక జివిఎంసి హైస్కూల్ విద్యార్థులకు టీచర్స్ హెల్ప్ గ్రూప్ ఆధ్వర్యాన శని వారం టేక్ స్కేళ్లు పంపిణీ చేశారు. సుమారు 150 మంది విద్యార్థులకు స్కేళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సిహెచ్.సింహాచలం, ఉపాధ్యాయులు నయీమ్ అన్సారీ, సుజాత కుమారి, టీచర్స్ హెల్ప్ వ్యవస్థాపకులు మరగడ రామకృష్ణ పాల్గొన్నారు.

## సామాన్యులకు అందుబాటులో వైద్యం

ప్రజాశక్తి -ఆనందపురం : డాక్టర్ లక్ష్మణ్ రాయల్ సూపర్ స్పెషాలిటీ పోలి క్లినిక్ ద్వారా సామాన్యులకు వైద్యం అందుబాటులో ఉంచినట్లు డాక్టర్ బంటుబిల్లి లక్ష్మణరావు తెలిపారు. ఆనందపురం మండలం బంటుపల్లి కల్లాల రోడ్డులో డాక్టర్ లక్ష్మణ్ రాయల్ సూపర్ స్పెషాలిటీ పోలి క్లినిక్ హాస్పటల్‌లో ఫ్యామిలీ హెల్త్ కార్డులను శనివారం ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతంలో మధ్యతరగతి, సామాన్య ప్రజలకు వైద్యం అందించడమే ధ్యేయంగా హాస్పటల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హెల్త్‌కార్డు తీసుకున్నవారి కుటుంబానికి ఏడాది మొత్తం కన్సల్టెంట్ ఫీజు, టెలికాలింగ్ సౌకర్యం ఉచితంగా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో జనరల్ కేర్, స్పోర్ట్స్ ఇంజూరి, స్పెషలిస్ట్ ఆర్థో, న్యూరో కండిషన్స్, రీహెబిటేషన్ స్పెషలిస్ట్, కీళ్లనొప్పులు, మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పి, పక్షవాతం, ఊబకాయం నియంత్రణ, మెడ నొప్పులు, వెన్నుముక, జనరల్ ఫిజిషియన్, జనరల్ సర్జన్, చిన్న పిల్లల సమస్యలకు సరైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష బ్రోచర్ విడుదల

ప్రజాశక్తి- పద్మనాభం : పేద ప్రజలకు వైద్య సేవలు చేరువ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష బ్రోచర్‌ను శనివారం మండల కాంప్లెక్స్ లో జరిగిన ప్రజా వేదిక కార్యక్రమంలో ఎంపిపి రాంబాబు, పీడీ సందీప్, ఇతర అధికారులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ, ప్రజారోగ్యాన్ని మెరుగు పరచాలని 15 రోజులు పాటు ఇంటింటికీ సర్వే చేసి వారి కుటుంబంలో ఉన్న ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొంటారని తెలిపారు. మెగా వైద్య శిబిరాన్ని ఆయా గ్రామాల్లో ఉన్న హెల్త్ క్లినిక్‌లలో ఏర్పాటుచేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి మణికుమారి, హెల్త్ సిబ్బంది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 'ఉపాధి' పనులపై ప్రజా వేదిక

ప్రజాశక్తి పద్మనాభం : ఉపాధి హామీ చట్టం పనులపై 2022 -23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండల కాంప్లెక్స్ పరిధిలో ఉన్న వెలుగు కార్యాలయం ఎదుట శనివారం ఎంపిపి రాంబాబు ఆధ్వర్యాన ప్రజావేదికను ఏర్పాటుచేశారు. మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పనులు కింద 2022 -23 ఆర్థిక సంవత్సరానికి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, జిల్లా పరిషత్, ఆర్‌డబ్ల్యుఎస్, సోషల్ ఫారెస్ట్ శాఖల నుంచి 1095 పనులపై ప్రజా వేదిక నిర్వహించారు. ఉపాధి హామీ పథకం కూలీలకు రూ.9,56,68,107, వివిధ రకాల మెటీరియల్‌కు రూ.24,45,49,663 ఖర్చు చేసినట్లు ప్రజావేదికలో వివరించారు. ఈ సందర్భంగా పీడీ సందీప్ మాట్లాడుతూ, కొన్ని పంచాయతీల్లో జరిగిన సామాజిక తనిఖీల్లో 50 రోజుల్లోపే పనిదినాలు జరిగినట్లు వెల్లడించారు. కొన్ని పంచాయతీల్లో మస్టర్లు దిద్దుబాటులో ఉన్నట్లు సామాజిక తనిఖీ బృందాలు గుర్తించినట్లు తెలిపారు. ఏడు పంచాయతీల్లో వీఆర్‌పిలను నియమించాలని ఎంపిపి రాంబాబు కోరారు. వీఆర్‌పి లేక ఉపాధి పనులు సక్రమంగా జరగడంలేదని పీడీ సందీప్‌కు పాండ్రంగి గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు ఎం.శ్రీను సభలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిడి రోజారమణి, ఆంజనేయులు, ఎస్‌టిఎం జి గౌరీశంకర్, కె.మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వేదికపై అధికార యంత్రాంగం

# ఘనంగా ఓజోన్ దినోత్సవం

ప్రజాశక్తి-యంత్రాంగం

**ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పలుచోట్ల శనివారం ఘనంగా నిర్వహించారు. ఓజోన్ పొర నాశనమైతే అతినీలలోహిత కిరణాలు భూమిని తాకి జీవరాశుల ఉనికిని నష్టపరుస్తాయని వక్తలు పేర్కొన్నారు.**

**మధురవాడ :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ పర్యావరణ శాస్త్ర విభాగం ఆధ్వర్యాన ఓజోన్ దినోత్సవాన్ని నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ వివిఎస్.కృష్ణ, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.వేదవతి, డాక్టర్ సరిత, డాక్టర్ సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

**భీమునిపట్నం :** స్థానిక ప్రభుత్వ డైట్‌లో ఓజోన్ పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపల్ ఎల్ సుధాకర్, వైస్ ప్రిన్సిపల్ జి.రవి, అధ్యాపకులు మాధవి, మహాలక్ష్మి, చాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

**జ్ఞానాపురం :** ఎన్ఎస్ఎస్ గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్, సెయింట్ జోసెఫ్స్ కాలేజ్ ఫర్ ఉమెన్ సంయుక్తంగా "సముద్ర కాలుష్యం, ఓజోన్ పొరపై ప్రభావాలు" అనే అంశంపై సెమినార్‌ను నిర్వహించాయి. విశాఖపట్నంలోని సిఎస్ఐఆర్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ రీజనల్ సెంటర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ బెల్లె దామోదర షెనాయ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాణిక్యకుమారి, డాక్టర్ జె.నిర్మల, డాక్టర్ ఎం.పద్మసుందరి, డాక్టర్ నాగరాజు, డాక్టర్ మూసమి శంకర్, రాజేష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ములగాడ :** ఓజోన్ పొరను రక్షించేందుకు విద్యుత్తు ఉపకరణాలు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, మొక్కలను విరివిగా పెంచాలని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి కోరారు. స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో ఓజోన్ దినోత్సవం సందర్భంగా జాతీయ సేవా పథకం, రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి, వి.అంజలీదేవి, ఎ.సంధ్యారాణి, వలీషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు ప్రిన్సిపల్ సర్టిఫికెట్లను, బహుమతులను అందజేశారు. అంతా ఓజోన్ పొరను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు.

**చోడవరం :** అడ్డూరు యుపి పాఠశాలలో ఓజోన్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం చైతన్య శీల మాట్లాడుతూ కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలను నాటాలన్నారు. ఉపాధ్యాయులు రమణ, సుష్మా, హేమలత పాల్గొన్నారు.

**సబ్బవరం:** మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం లోను, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓజోన్‌డే నిర్వహించారు. ఓజోన్ పొర క్షీణత వల్ల జరిగే అనర్ధాలపై గురుకులం సైన్స్ ఉపాధ్యాయుడు జి జానకిరామ్ వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ కె.విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఓజోన్ పరిరక్షణకు మొక్కలు నాటాలన్నారు. ఓజోన్ పొర క్షీణతపై రూపకం ప్రదర్శించిన విద్యార్థులకు ప్రిన్సిపల్ బహుమతులు అందించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హెచ్ఎం ఎస్.తిరుపతిరావు ఆధ్వర్యంలో గొడుగులు ర్యాలీ, క్విజ్, డ్రాయింగ్, పెయింటింగ్, స్లొగన్స్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

**అనకాపల్లి :** ఏఎంఏఎల్ కళాశాలలో ఓజోన్ డే నిర్వహించారు. ఓజోన్ పొర ప్రాధాన్యాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయబాబు విద్యార్థులకు వివరించారు. మొక్కలను నాటాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎస్ మహేశ్వరరావు, బయాలజీ హెడ్ డాక్టర్ ఎమ్ హరిబాబు, కెమిస్ట్రీ హెడ్ ఎన్ శ్యామల, కళాశాల సూపరింటెండెంట్ శ్రీమతి అనురాధ పాల్గొన్నారు.

# డాప్లర్ వెదర్ రాడార్ సందర్శన

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని గిడిజాలలోని సాయిగణపతి ఇంజనీరింగ్ కాలేజ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్ ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరం విద్యార్థులు కైలాసగిరిలోని డాప్లర్ వెదర్ రాడార్‌ను సందర్శించారు. వారితో పాటు మూడవ సంవత్సర విద్యార్థులు కూడా ఈ పారిశ్రామిక సందర్శనలో పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివి.ప్రదీప్‌వర్మ పారిశ్రామిక సందర్శన అవసరం, ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. సాంకేతిక విద్యలోనే పారిశ్రామిక ప్రగతి సాధ్యమని, తరగతి గదిలో నేర్చుకున్న విద్యను, పరిజ్ఞానాన్ని, పరిశ్రమ అవసరాలకు ఎలా అన్వయించుకోవాలో ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఇలాంటి పర్యటనలు దోహదపడతాయని తెలిపారు. విద్యతో పాటు విద్యార్థులకు పరిశ్రమల పనితీరుపై అవగాహన కల్పించేందుకు పారిశ్రామిక పర్యటనలకు పంపుతున్నామని కరస్పాండెంట్ ఎన్.వేణుగోపాల్ తెలిపారు. విద్యార్థులకు డాప్లర్ వెదర్ రాడార్ స్టేషన్ ట్రైనింగ్ పనితీరును, విజయాలను, లక్ష్యాలను వివరించారు. ఈ పర్యటనలో ఇసిఇ ఉపాధ్యాయులు వాణి, సురేష్, రాంబాబు, అనీల్ కుమార్, విభాగాధిపతి భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక సందర్శనలో సాయి గణపతి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు

# నేరాలు ఘోరాలు

## 5 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి -కొత్తకోట:పాడేరు ఏజెన్సీ నుంచి పశ్చిమ గోదావరి జిల్లాకు కొత్తకోట మీదుగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తుల నుంచి ఐదు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు కొత్తకోట ఎస్ఐ విభూషణరావు తెలిపారు. శనివారం ఆయన తెలిపిన వివరాల మేరకు ఉదయం ముందస్తు గా అందిన సమాచారం మేరకు కొత్తకోట గ్రామ సమీపంలో స్థానిక ఎస్ఐ సిబ్బందితో తనిఖీలు చేపట్టగా పాడేరు, తాడేపల్లిగూడెం గ్రామాలకు చెందిన ముగ్గురు యువకుల బ్యాగ్‌ల నుంచి ఐదు కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని వారిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. చోడవరం కోర్టుకు తరలించామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-కొత్తకోట:రావికమతం మండలం మత్స్యవానిపాలెం గ్రామ సమీపంలో శనివారం సాయంత్రం ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో కన్నంపేట గ్రామానికి చెందిన వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాలు మేరకు.. కన్నంపేట గ్రామానికి చెందిన బలిజి కళ్యాణం టి.అర్జాపురం గ్రామంలో పని ముగించుకొని తన బైక్ పై కన్నంపేట వస్తూండగా మత్స్యవానిపాలెం గ్రామ జంక్షన్ వద్ద ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి ముందు వెళ్తున్న కారును బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కళ్యాణం కు తీవ్ర గాయాలు కాగా స్థానికులు సకాలంలో స్పందించి కళ్యాణం కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో పాటు 108 వాహనానికి కూడా సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు కళ్యాణాన్ని 108 వాహనంలో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## క్రికెట్ స్టేడియంలో పనులు వేగవంతం

ప్రజాశక్తి-పిఎం.పాలెం : నవంబర్‌లో జరిగే ఇండియా-ఆస్ట్రేలియా మ్యాచ్‌కు డాక్టర్ వైఎస్ఆర్ ఎసిఎ- విడిసిఎ క్రికెట్ స్టేడియంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్ఆర్.గోపినాథ్‌రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. శనివారం పాలకవర్గ సభ్యులు, అధికారులతో కలిసి స్టేడియాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియంలో చేపట్టాల్సిన పనులు, వసతులపై చర్చించి సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. స్టేడియంలో పిచ్, గ్యాలరీ, కార్పొరేట్ బాక్సులు, లైటింగ్ తదితర చోట్ల చేపట్టాల్సిన పనులపై సమీక్షించారు.

## వికలాంగుల ఆటల పోటీలలో యోగేష్ ప్రతిభ

ప్రజాశక్తి -ఆనందపురం : వికలాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలలో ఆనందపురం భవిత కేంద్రం విద్యార్థి ఇల్లిపల్లి యోగేష్ సాఫ్ట్ బాల్ ఆటలో ద్వితీయ స్థానంలో నిలిచారు. డిఇఒ చంద్రకళ బహుమతిని అందజేశారు. చినగదిలి మండలం తోటగురువు జిల్లా పరిషత్ హైస్కూల్లో వికలాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలు జరగగా ఆనందపురం మండలం నుంచి అయిదుగురు పాల్గొన్నారు. దుక్కవానిపాలెం గ్రామానికి చెందిన ఇల్లిపల్లి యోగేష్ సాఫ్ట్‌బాల్‌లో ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో కలమట శ్రీనివాసరావు, నాగమణి యోగేష్‌ను అభినందించారు.

**నోటీసు**

**మహారాజశ్రీ విజయనగరం జిల్లా స్పెషల్ జడ్జి Cum SC-ST జడ్జి Cum IV అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి**

**IA 18/2023 OS 16/2021**

Between:
గణివాడ శివ సత్యన్నారాయణ ...పిటీషనరు/వాద్ది
And:
కొప్పిశెట్టి లలిత వగైరాలు ....రెస్పాండెంట్/ప్రతివాద్దు
To
**R2.** కొప్పిశెట్టి రమేష్, S/o లేటు హనుమంతురావు, వ్యాపారం, R/o Door No. 113/7, షిప్‌యార్డ్ కోలనీ, పోతుల మల్లయ్యపాలెం, గ్రేటర్ విశాఖపట్నం కార్పొరేషన్ ఏరియా, విశాఖపట్నం జిల్లా.

పై నెంబరు IA లో 2వ రెస్పాండెంట్‌కి శ్రీ కోర్టువారి మూలంగా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినన్నూ అమలు కానందున **తేదీ 25-09-2023న ఉదయం 10-30 ని॥లకు** పై కోర్టులో స్వయంగా గాని, అడ్వకేటు ద్వారా గాని, హాజరు కావలయునని శ్రీ కోర్టువారి ఆదేశం. లేనిచో పరోక్షంగా తీర్మానించబడును.

శ్రీ కంటుభుక్త శ్రీనివాసరావు
అడ్వకేటు, నెల్లిమర్ల,
విజయనగరం,
సెల్: 9440282934

**నోటీసు**

**మహారాజశ్రీ విజయనగరం జిల్లా స్పెషల్ జడ్జి Cum SC-ST జడ్జి Cum IV అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి**

**IA 19/2023 OS 16/2021 IA 193/21**

Between:
గణివాడ శివ సత్యన్నారాయణ ...పిటీషనరు/వాద్ది
And:
కొప్పిశెట్టి లలిత వగైరాలు ....రెస్పాండెంట్/ప్రతివాద్దు
To
**R2.** కొప్పిశెట్టి రమేష్, S/o లేటు హనుమంతురావు, వ్యాపారం, R/o Door No. 113/7, షిప్‌యార్డ్ కోలనీ, పోతుల మల్లయ్యపాలెం, గ్రేటర్ విశాఖపట్నం కార్పొరేషన్ ఏరియా, విశాఖపట్నం జిల్లా.

పై నెంబరు IA లో 2వ రెస్పాండెంట్‌కి శ్రీ కోర్టువారి మూలంగా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినన్నూ అమలు కానందున **తేదీ 25-09-2023న ఉదయం 10-30 ని॥లకు** పై కోర్టులో స్వయంగా గాని, అడ్వకేటు ద్వారా గాని, హాజరు కావలయునని శ్రీ కోర్టువారి ఆదేశం. లేనిచో పరోక్షంగా తీర్మానించబడును.

శ్రీ కంటుభుక్త శ్రీనివాసరావు
అడ్వకేటు, నెల్లిమర్ల,
విజయనగరం,
సెల్: 9440282934

# దళితుల భూములకు రక్షణ కల్పించండి

ప్రజాశక్తి-ఉక్కునగరం : దళితుల భూములకు రక్షణ కల్పించాలని జివిఎంసి 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత వడ్లపూడి సర్వే నెంబర్ 11/2 దళితుల సామాజిక భవనం, గ్రంథాలయం భవనాన్ని కూల్చివేసి పోలీసుల అండతో పెత్తందారులు ఆక్రమించడాన్ని వ్యతిరేకిస్తూ కెవిపిఎస్ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం దువ్వాడ పోలీస్ స్టేషన్ సిఐకి ఫిర్యాదు చేశారు. ఈ ధర్నానుద్దేశించి డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ, 30 సంవత్సరాలుగా ఈ భూమిపై దళితులకు హక్కు ఉందని, దానికి సంబంధించిన పత్రాలు ఉన్నాయని తెలిపారు. గతంలో హైకోర్టును ఆశ్రయించి వాటిపై స్టేటస్-కో పొందినప్పటికీ రాజకీయ నాయకుల సహకారంతో వాటిని ఆక్రమించుకోవడానికి ఆక్రమణదారులు పోలీసుల సహాయంతో రౌడీయిజం చేస్తున్నారని విమర్శించారు. ఈ పద్ధతిని కొనసాగిస్తే దళితుల భూములతో పాటు వారి ప్రాణాలకు కూడా రక్షణ లేకుండా పోతుందన్నారు. కాపాడవలసిన పోలీసులు వారిపై దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ విశాఖ జిల్లా కార్యదర్శి టి.చిరంజీవి, అధ్యక్షులు ఎం.సుబ్బన్న, కె.అప్పారావు, నూకరాజు, శ్రీరాములు, గంగాభవాని, లక్ష్మి, పద్మ, అధిక సంఖ్యలో మహిళలు, దళితులు పాల్గొన్నారు.

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న కార్పొరేటర్ గంగారావు

## చదువుకు అనుకూలంగా పౌరగ్రంథాలయం

ప్రజాశక్తి-సీతమ్మధార : పోటీ పరీక్షల నిమిత్తం విద్యార్థులు చదువుకోడానికి విశాఖ పౌర గ్రంథాలయం ఎంతో అనుకూలంగా ఉందని డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ అనంత శేఖర్ పేర్కొన్నారు. పౌర గ్రంథాలయాన్నిశనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన టెక్నాలజీతో కూడిన సదుపాయాలు, పుస్తకాలు, పేపర్లు ఉండటం సంతోషకరమన్నారు. అనంతరం విద్యార్థులతో కాసేపు సంభాషించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం కార్యదర్శి డిఎస్.వర్మ, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఆర్ నగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 14వ వార్డు సీతమ్మధార సచివాలయం పరిధి ఎస్ఆర్.నగర్ ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు, 14వ వార్డు కార్పొరేటర్ కె.అనీల్‌కుమార్‌రాజుతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల సమస్యలనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ, జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజా ప్రతినిధులే గడప గడపకూ వెళ్లి ప్రజలను కలుసుకొని సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్‌రాజు, అమర్‌రెడ్డి, నూకరాజు, శ్రీనివాస్ రాజు, బల్లశ్రీను పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజు

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 96వ వార్డు పరిధి రెల్లి కాలనీలో డ్రెయినేజీలు, పైప్‌లైన్‌కు ఎమ్మెల్యే అదీప్‌రాజ్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానికులు డ్రెయినేజీలు, పైప్‌లైన్ల సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని, దీంతో జివిఎంసి నిధుల సుమారు రూ.మూడు లక్షలు ఈ పనులకు కేటాయించినట్లు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు దాడి ఉమామహేష్, పిఎసిఎస్ ఛైర్మన్ శరగడం నరసింహామూర్తి, గొర్ల రామానాయుడు, కిల్లి అప్పారావు, లెక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవ కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-సీతమ్మధార : దేవాదాయ శాఖ పరిధిలో సీతంపేట కూడలిలో ఉన్న దుర్గాగణపతి ఆలయంలో ఈ నెల 18 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించనున్న వినాయక ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను శనివారం కార్పొరేటర్ సారిపల్లి గోవింద్‌తో కలిసి ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజూ ఉదయం 5 గంటల నుంచి విశేష పూజలు, గణపతి హోమం, మహా అభిషేకం, సహస్రనామార్చన, ప్రత్యేక అలంకరణ ఉంటుందని తెలిపారు. ప్రతి రోజూ సాయంత్రం దుర్గాగణపతి రోజుకొక అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారని పేర్కొన్నారు. కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ మాట్లాడుతూ, ప్రతి రోజూ సాయంత్రం ఆలయం వద్ద భక్తి సాంస్కృతిక కార్యక్రమాలు, 27వ తేదీన సాయంత్రం భారీ ఊరేగింపు ఉంటాయని తెలిపారు. ఆలయ ఈవో రమాభాయి మాట్లాడుతూ, రూ. 300 చెల్లించి భక్తులు తమ గోత్ర నామాలతో తొమ్మిది రోజులు సహస్ర నామార్చనతో పూజ చేయించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్, ఆలయ అర్చకులు నటరాజన్, మొకర వెంకటరావు, వై.దేవేంద్రరావు, వానపల్లి లక్ష్మణరావు, బోర వెంకటరమణ, సారిపిల్లి గంగరాజు, గౌరినాయుడు, అప్పన్న, ఉప్పాడ సన్నీ, హరి, శ్రావణ్ మన్మథరావు పాల్గొన్నారు.

## జగదీశ్వరరావు వర్ధంతి

ప్రజాశక్తి -మధురవాడ : పౌర సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకుడు జగదీశ్వరరావు ప్రథమ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వరరావు చిత్రపటానికి సంఘం గౌరవాధ్యక్షులు ఎల్ఎస్.నాయుడు, అధ్యక్షులు నాగోతి సూర్యప్రకాష్ పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం సంఘానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జగన్మోహన్‌చౌదరి, బెల్లపు పాపారావు, బాబ్జి, పోలిశెట్టి నాగేశ్వరరావు, మామిడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## 24న న్యాయస్థానాల సముదాయం ప్రారంభం

ప్రజాశక్తి-విశాఖ లీగల్ : నగరంలో గ్రీన్‌పార్కు హోటల్ పక్కన నూతనంగా నిర్మించిన న్యాయస్థానాల సముదాయాన్ని ఈ నెల 24వ తేదీన ప్రారంభించనున్నట్లు విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చింతపల్లి రాంబాబు తెలిపారు. ఈ మేరకు శనివారం సాయంత్రం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కార్యాలయంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, విశాఖపట్నం పరిపాలన జడ్జి యు.దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్, మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఎస్.శ్రీదేవి, సీనియర్ న్యాయవాదులు సమావేశమయ్యారు. న్యాయవాదులు, న్యాయమూర్తులు పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఏడేళ్ల క్రితం అప్పటి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జ్యోతిర్మయి ప్రారంభించిన న్యాయస్థానాల సముదాయ నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. ఈ సముదాయంలోకి కుటుంబ న్యాయస్థానాలు ఒకటి, రెండు, 10 క్రిమినల్ కోర్టులు బదిలీ చేస్తారు. దసరా సెలవుల అనంతరం కొత్త కోర్టులు అన్ని స్థాయిలలో పూర్తిగా పనిచేస్తాయి. ఈ భవన ప్రారంభోత్సవానికి రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో పాటు ఇతర న్యాయమూర్తులు వస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి పైలా శ్రీనివాసు, నమ్మి సన్యాసిరావు, పూర్వ అధ్యక్షుడు రవీంద్ర ప్రసాద్, కెఎస్ఎన్.సురేష్‌కుమార్, జి.సుమన్, సీనియర్ న్యాయవాదులు బగాది తులసీదాస్, సాయిబాబా, సుధాకర్, సిబిసిఐడిపిపి శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ ఖర్చుల ఆమోదం

ప్రజాశక్తి- సీతమ్మధార : పౌర గ్రంథాలయ విశాఖ జిల్లా శాఖ 2023-24 ఆర్థిక సంవత్సరానికి వివిధ పద్దుల కింద పంపిన ఖర్చులకు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆమోదం తెలిపింది. రామటాకీస్ సమీపంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వ సభ్య సమావేశం శనివారం నిర్వహించారు. గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కొండా రమాదేవి అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశంలో పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఆమోదించి పంపించిన వివిధ పద్దుల కింద మొత్తాలను ఖర్చు చేసుకొనుటకు చర్చించి ఆమోదించారు. ఈ సమావేశములో జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, ఎ.ఎ.జ్యోతి, డి.చిన్నికృష్ణ, ఎంఎవి.శ్రీనివాసరావు, ఆర్ఎస్‌హెచ్.వెంకటరావు పాల్గొన్నారు.

## సామాజిక భవనాల కోసం వినతి

ప్రజాశక్తి -భీమునిపట్నం : తగరపువలసలో వివాహాలు, శుభకార్యాలు జరుపుకునేందుకు దళిత సామాజిక తరగతికి ఉపయోగపడేలా అరెకరా విస్తీర్ణంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజిక భవనం, వెనుక బడిన తరగతులకు ఉపయోగ పడేలా ఆనందపురంలో అరెకరా విస్తీర్ణంలో జ్యోతిరావు పూలే సామాజిక భవనం మంజూరు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు వినతిపత్రం అందజేశారు. విశాఖలో ముఖ్యమంత్రిని కలిసి శనివారం వినతి పత్రం అందజేసినట్లు ఎమ్మెల్యే ఒక ప్రకటనలో తెలిపారు.

## 'ఉక్కు' బహిరంగ సభకు మద్దతు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులు

ప్రజాశక్తి-ఉక్కునగరం : ఉక్కు పరిరక్షణకు సిపిఎం చేపట్టిన బైక్ ర్యాలీ, ఈ నెల 29న చేపట్టే బహిరంగసభకు ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు జి.శ్రీనివాసరావు అధ్యక్షతన ఎల్ఎంఎం పార్కులో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం 947 రోజులుగా పోరాటం చేస్తున్నా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. సిపిఎం చేపట్టిన బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు నమ్మి రమణ, చట్టి నర్సింగరావు, నాగరాజు, పిట్ట రెడ్డి, శశిభూషణ్, సత్యారావు, ఉరుకూటి అప్పారావు, పి.వెంటారావు, వేణు, ఉమ్మడి అప్పారావు, త్రినాథ్‌రెడ్డి, భాస్కరరావు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ ఎంవివి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

**విశాఖ ఎంపీ, తూర్పు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఎంవివి.సత్యనారాయణ జన్మదిన వేడుకలు శనివారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.**

**సీతమ్మధార :** - ఎంవిపి కాలనీలో జరిగిన వేడుకల్లో విఎంఆర్‌డిఎ యుడిఎ చైర్‌పర్సన్ చొక్కాకుల లక్ష్మి, వైసిపి నాయకులు వెంకటరావు దంపతులు ఎంపీకి పుష్ప గుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**ఆరిలోవ :** ఎంవివి సత్యనారాయణకు తూర్పు నియోజకవర్గం వైసిపి నాయకులు అల్లంపల్లి రాజబాబు, పేర్ల విజయచందర్, వానపల్లి ఈశ్వరరావు, గూడపాటి విక్టర్, సత్యాల వెంకట్, పారిపల్లి రామారావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి ఆధ్వర్యాన తోటగరువు ఎర్నిమాంబ కల్యాణమండపంలో ఎంపీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం వార్డులో నూతనంగా మంజూరైన పింఛన్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సత్తి మందారెడ్డి, కన్నేటి సుబ్బారెడ్డి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

**ఎంవిపి.కాలనీ :** విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ జన్మదిన వేడుకలు పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో వార్డు కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్‌ఛార్జిల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. పేదలకు పండ్లు పంపిణీ, అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. పలువురు ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు, పట్టణ ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, మేయర్ హరి వెంకట కుమారి, వైసిపి నగర అధ్యక్షులు కోలా గురువులు, నెడ్‌క్యాప్ ఛైర్మన్ కెకె.రాజు, మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్, నాయకులు ఆడారి ఆనంద్ కుమార్, ఆళ్ల శివగణేష్, శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

కేక్ కట్ చేస్తున్న ఎంపీ ఎంవివి.సత్యనారాయణ

విశాఖ పెదవాల్తేరు ఎల్‌బి కాలనీలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎంపీ ఎంవివి పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది సాదర స్వాగతం పలికారు.

# విశాఖకు తరలిన మున్సిపల్ కార్మికులు

చలో విశాఖకు ర్యాలీగా వెళుతున్న మున్సిపల్ కార్మికులు

**ప్రజాశక్తి -అనకాపల్లి :** సమస్యల పరిష్కారానికి జివిఎంసి మున్సిపల్ వర్కర్స్, పారిశుధ్య కార్మికులు, క్లాప్ డ్రైవర్స్ నిరవధిక సమ్మెలో భాగంగా జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శనివారం అనకాపల్లి జోనల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. చలో విశాఖ, జివిఎంసి వద్ద ధర్నాల్లో పాల్గొనేందుకు జివిఎంసి నుంచి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా యూనియన్ అనకాపల్లి జోనల్ గౌరవ అధ్యక్షులు గంటా శ్రీరామ్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.బాలకృష్ణ మాట్లాడుతూ సమస్యలకు కారణమైన ఆప్కాస్‌ను వెంటనే రద్దుచేసి కార్మికులందరను పర్మినెంట్ చేయాలని, సమానపనికి సమాన వేతనం చెల్లించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు మున్సిపల్ కార్మికులు అందరికి చెల్లించాలని, సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీమును పర్మనెంట్ ఉద్యోగులకు కొనసాగించాలని, క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 వేతనం చెల్లించాలని, డ్రైవర్లు, మలేరియా, కార్మికులకు హెల్త్ చెల్లించాలని, ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్సులు చెల్లించాలని, రిటైర్ అయిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ గా గ్రాట్యూటీ చెల్లించాలని, చనిపోయిన లేదా రిటైర్ కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని, ప్రభుత్వ పథకాలు మొత్తం మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.. కార్యక్రమంలో బొమ్మల రాము నిమ్మకాయల అజయ్, సోమాదుల వాసు, ఎస్ నూకరాజు, శేఖర్, అమ్మాజీ, శ్రీనివాసరావు, జలగడుగుల శివకుమార్, బుజ్జి పాల్గొన్నారు.

## పైపులైన్ నిర్వాసితులకు పరిహారం

పరిహారం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

**ప్రజాశక్తి - అచ్యుతాపురం :** పూడిమడక మత్స్యకారులకు పైప్‌లైన్ పరిహారం చెక్కులను ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు పంపిణీ చేశారు. శనివారం అచ్యుతాపురం మండల పరిషత్ కార్యాలయంలో 71 మంది పూడిమడక మత్స్యకారులకు ఒక్కొక్కరికి రూ. లక్ష 25 వేల చొప్పున పైప్‌లైన్ పరిహారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెక్కులు అందుకున్న లబ్దిదారులు ఎవరికీ ముడుపులు ఇవ్వొద్దని, ఎవరైనా అడిగితే ఫిర్యాదు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. టిడిపి ప్రభుత్వహయాంలో రూ.61 కోట్ల పరిహారం మంజూరుకాగా, అధికారులు, నేతలు కాజేశారని, దీనిపై డిడిసి సమావేశంలో జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తే, సమస్య పరిష్కరించకుండా ఏకంగా ఫైల్‌నే మాయం చేశారన్నారు. చెక్కుల పంపిణీలో డిసిసిబి మాజీ చైర్మన్ యువి.సుకుమార్ వర్మ, పూడిమడక సర్పంచ్ చాపల సుహాసిని వెంకటరమణ, తహశీల్దార్ శ్రీనివాసరావు, కాస్ట్ ఆఫ్ రెగ్యులేటరీ సలహా కమిటీ మెంబర్ చేపల వెంకటరమణ, వైసిపి మండల అధ్యక్షుడు దేశంశెట్టి శంకరరావు, చేపల శ్రీరాములు, పి వాసురాజు, ఒడిసెల శ్రీనివాసరావు, కోన బుజ్జి లాలం రాంబాబు పాల్గొన్నారు.

## డైట్ విద్యార్థుల ప్రతిభకు అభినందన

### సీక్రెట్ కెమెరాను గుర్తించే పరికరం రూపకల్పన

ప్రాజెక్టు రూపొందించిన విద్యార్థులు

**ప్రజాశక్తి -అనకాపల్లి :** రహస్యంగా పెట్టే కెమెరాను గుర్తించే పరికరాన్ని డైట్ కళాశాల విద్యార్థినులు రూపొందించారు. కెమెరాకు అమర్చిన సెన్సార్ ద్వారా సిగ్నల్ ట్రాన్స్మిట్ అయి, రహస్యంగా అమరిచ్చి కెమెరా నుంచి సిగ్నల్ రిసీవ్ చేసుకునే పరికరం తమవెంట తీసుకుని వెళితే బీప్ సౌండ్ వస్తుందని, .తద్వారా రహస్య కెమెరాను గుర్తించవచ్చని ప్రాజెక్ట్ ఇంజినీర్ బి. శేషగిరి రావు తెలిపారు. ట్రయిల్‌రూం వంటి చోట్ల రహస్య కెమెరాలను అమర్చి చిత్రీకరించే పనికి దీని ద్వారా అడ్డుకట్టవేయవచ్చన్నారు. డైట్ విద్యార్థినులు బి.కుసుమాంజలి, బి. ప్రణతి దేవి, సిహెచ్.దీపిక, బి.భాస్కర్, జి. తనుజ్ ఈ పరికరాన్ని రూపొందించగా ప్రాజెక్ట్ గైడ్‌గా జి.శివకుమారి వ్యవహరించారు.ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల చైర్మన్ రత్నాకర్, ప్రిన్సిపల్ డాక్టర్ వైకుంఠరావు, డీన్ అకడమిక్స్ డాక్టర్ కె. పార్వతి, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ పి పూర్ణ ప్రియ అభినందించారు.

## ఉక్కు రక్షణ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి -అనకాపల్లి :** స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్తరాంధ్ర ఉక్కు రక్షణ బైక్‌యాత్ర జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకరరావు, సిపిఎం సీనియర్ నాయకులు ఏ బాలకృష్ణ కోరారు.. శనివారం స్థానిక దొడ్డి రామునాయుడు కార్మిక కర్షక నిలయంలో బైక్‌యాత్ర వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల20న విశాఖపట్నంలోని గాంధీ విగ్రహం వద్ద ప్రారంభమై, ఆరు జిల్లాల గుండా 1200 కిలోమీటర్లు సాగి, 29న కూర్మన్నపాలెం స్టీల్ ప్లాంట్ కార్మికులదీక్ష శిబిరం వద్ద ముగుస్తుందన్నారు. ముగింపు సందర్భంగా 29న సాయంత్రం ఐదు గంటలకు భారీ బహిరంగసభ ఉంటుందని, దీనికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరవుతారన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణపై కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించు కోకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. పోరాడి సాధించుకున్న స్టీల్‌ప్లాంటు ఇపుడు ప్రైవేటుపరం కాకుండా మరోపోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బైక్‌యాత్రలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.రాజు, వురుకిటి సూర్యనారాయణ ,కాళ్ళ తెలయ్య బాబు, బి.నూక అప్పారావు, పి.చలపతి పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నేతలు

## సాగునీరు లేక అరకొరగా నాట్లు

### రైతు సంఘం జిల్లా నాయకుల ఆవేదన

పెంజెరువు ఆయకట్టు రైతులతో మాట్లాడుతున్న రైతు నేతలు

**ప్రజాశక్తి - యలమంచిలి :** పెంజెరువు ఆయకట్టు భూములకు నీరందక ఉడుపులు సాలేదని జిల్లా రైతుసంఘం అధ్యక్షుడు కర్రి అప్పారావ అన్నారు. శనివారం పంటపొలాలను పరిశీలించి, రైతులను పరామర్శించారు. చిన్న కాలువల్లో పారుతున్న వర్షం నీరు ఆధారంగా ఆయిల్ ఇంజన్‌తో నీరు తోడుతూ అరకొరగా ఉడుపులు సాగిస్తున్నారన్నారు. పొలాలకు సాగునీరు అందించే పంట కాలువల్లో మున్సిపాలిటీ చెత్త వేయడం వలన పెంజెరువు నీరు పారడం లేదన్నారు. అదీ కాకుండా నర్సాపురం ఆనకట్ట దగ్గర పంటకాలువ పూడిక తీయక పెంజెరువు నీరు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.కరువు ప్రాంతంగా ప్రకటించి రుణాలు మాఫీ చేయాలని కోరారు . కార్యక్రమంలో రైతు సంఘం కార్యవర్గ సభ్యులు కోరుబిల్లి సత్యనారాయణ, కాలువ సంఘం పూర్వ అధ్యక్షులు అగ్గాల అప్పలరాజు, మోటూరు బుజ్జిబాబు, మజ్జి మాణిక్యం, వీరన్న దొర పాల్గొన్నారు.

## టిడ్కో లబ్ధిదారుల డిపాజిట్ వాపసు

### మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి

**ప్రజాశక్తి - యలమంచిలి :** టిడ్కో ఇళ్లు మంజూరు కాని లబ్దిదారుల డిపాజిట్ వాపస్ చేయనున్నట్లుంది. మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారిఅన్నారు. శనివారం యలమంచిలి పురపాలక సంఘం కార్యాలయంలో టిడ్కో ఇళ్లపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ టిడ్కో ఇళ్లు రాని లబిదారుల సొమ్ము వాపసు గురించి ఒకేఒక్క ఎజెండాతో ప్రత్యేక సమావేశం నిర్వహించామన్నారు. వీటికి సంబంధించి రెండు నెలలుగా కనిపించకుండా పోయిన నాలుగు ఫైళ్ల కోసం విచారిస్తున్నామని, అందులో మూడు ఫైళ్లు దొరికాయన్నారు. బ్యాంకులకు వెళ్లి సొమ్ము జమచేసిన అకౌంట్లను పరిశీలించి అసలైన అడ్వాన్స్ చెల్లింపు దారుల్ని గుర్తిస్తున్నామని, బ్యాంకు స్టేట్‌మెంట్లతో సరిచూస్తున్నామన్నారు.. 112 లబ్దిదారుల్లో 68 లబ్దిదారుల వివరాలు సేకరించామని, వారికి బ్యాంకు వారీగా రూ.39 లక్షల 55 వేలు చెల్లించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. గల్లంతైన మరో 44 మంది లబ్దిదారుల వివరాలు సేకరిస్తున్నాం. వారికీ త్వరలోనే సొమ్ము వాపసు చేస్తామని వివరించారు. ఆది నుంచీ టిడ్కో ఇళ్ల లబ్దిదారుల వ్యవహారం గందరగోళంగానే ఉందని, లబ్దిదారుల గుర్తింపు అనంతరం పాలకవర్గం లేని సమయంలో మున్సిపల్ అధికార్లు అడ్డదిడ్డంగా 109 పేర్లు తొలగించారన్నారని రమాకుమారి వివరించారు. మగవారి పేరున డి.డి.లు కట్టినవి, తర్వాత మహిళల పేరున మార్చడం వలన లబ్దిదారుల వివరాలలో గందరగోళం నెలకొందన్నారు.వీటన్నింటినీ సరిచేసి, లబ్దిదారులకు అన్యాయం జరగకుండా డిపాజిట్ డబ్బులు వాపసు చేస్తామన్నారు. సమావేశంలో కమిషనర్ కె.ఎ.కొండలరావు, ఎంఇ వీరయ్య, కౌన్సిలర్లు, దాసరి కుమార్, టిపిఒ శ్రీలక్ష్మి, ఆర్ఒ నీలిమ, మేనేజరు ప్రభాకరరావు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ప్రభుత్వవిప్ ధర్మశ్రీ

**ప్రజాశక్తి-చోడవరం :** మౌలిక వసతులు కల్పించడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. శనివారం అన్నవరంలో రైతు భరోసా కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సచివాలయం, కల్యాణ మండపం భవనాలను ప్రారంభించారు. డిఓఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, డిఇ ప్రసాద్, ఎంపిపి గాడి కాసు, చోడవరం ఉప సర్పంచ్ పుల్లేటి వెంకట రావు, పందిరి శ్రీను, వెంపలి ఆనందేశ్వరరావు, అప్పారావు యాదవ్, బైన ఈశ్వరరావు, దేవరపల్లి సత్య పాల్గొన్నారు.

## అప్పారావు కుటుంబానికి పరామర్శ

**ప్రజాశక్తి -సబ్బవరం.:** ఈ నెల10న అనారోగ్యంతో మీతి చెందిన జెడ్‌పి వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు కుటుంబాన్ని మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి శనివారం పరామర్శించారు. మండలంలోని ఎల్లుప్పి మఱిపాలెం గ్రామంలో తుంపాల ఇంటికి వెళ్లి అప్పారావు సతీమణి పార్వతి, కుమారులు ప్రసాద్, సాయిలను పరామర్శించి ఓదార్చారు. తుంపాల చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు.కార్యక్రమంలో టీడీపీ నేతలు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, కోటాన అప్పారావు, రొంగలి దేముడు, రేనుపూడి రమణ, దొడ్డి సూర్యప్రకాష్ రావు, డి. ప్రసాదరావు,దాసరి వెంకట రమణ, తమరాణ బంగారు నాయుడు, బుదిరెడ్డి కనకరాజు, ఆకుల గణేష్, గవర సత్యనారాయణ, గవర అప్పారావు, పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అప్పారావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి బండారు

## డిజిటల్ మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దుదాం

### ఆత్మీయ సమ్మేళనంలో కోరువాడ హైస్కూల్ పూర్వ విద్యార్థులు

**ప్రజాశక్తి- కె.కోటపాడు :** మండలంలోని కొరువాడ జెడ్‌పి హైస్కూల్ 1993-94 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం జరిగింది. 'మన బడి - మన బాధ్యత' అనే ఆశయంతో పూర్వ విద్యార్థులు అందరూ కలిసి కొరువాడ హైస్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ (కోషా)గా ఏర్పాటయ్యారు కొరువాడ హైస్కూల్‌ను డిజిటల్ మోడల్ స్కూల్‌గా చేయాలని నిశ్చయించారు. ఇందులో భాగంగా శనివారం హైస్కూల్ హెచ్ఎం కమల కుమారికి ఒక ప్రింటర్, 100 స్కూల్ డ్రైలు, 20 ప్లాస్టిక్ కుర్చీలు, ఒక గ్రీన్ బోర్డ్ విత్ స్టాండ్ అందజేశారు. ఇవే కాకుండా మున్ముందు పాఠశాలకు ఏ అవసరమొచ్చినా తామున్నామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులసేవలను పలువురు అభినందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎల్.గణపతి బాబు, జి.వెంకటరావు, ఆర్‌కె. నాయుడు, ఎల్.కనకరాజు, ఎస్.రామకృష్ణ, ఎన్. శ్రీరామూర్తి, కె. శ్రీను, వి.నాగభూషణం, డి. శ్రీను, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రింటర్ బహూకరిస్తున్న పూర్వ విద్యార్థులు

## స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ

ర్యాలీ చేస్తున్న మున్సిపల్, ఆరోగ్యసిబ్బంది, విద్యార్థులు

**ప్రజాశక్తి - యలమంచిలి :** పట్టణాలన్నీ యువత ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నినాదంతో పరిశుభ్రం కావాలని చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, కమిషనర్ కె.ఎ.కొండలరావు కోరారు. శనివారం స్థానిక మున్సిపాలిటీలో యూత్ వెర్సస్ గార్బేజ్ ర్యాలీ జరిగింది. శనివారం మున్సిపల్ కార్యాలయం నుంచి వైఎస్ఆర్ విగ్రహం వరకు ఆశ కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, కళాశాల విద్యార్థులు. సచివాలయ కార్యదర్శులు ర్యాలీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరి బాధ్యతగా, కనీసం రెండు మొక్కలైనా నాటాలన్నారు. అనంతరం మానవహారంగా ఏర్పడి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, కమిషనర్ కె.ఎ.కొండలరావు, మేనేజరు ప్రభాకరరావు, టిపిఒ శ్రీలక్ష్మి, సిఎంఒ పద్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## పంటల నమోదు తప్పనిసరి

**ప్రజాశక్తి- దేవరాపల్లి :** ప్రతి రైతూ తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వి. రవీంద్ర అన్నారు. శనివారం మండల కేంద్రమైన దేవరాపల్లిలో పంటల నమోదును పరిశీలించారు. పంట నమోదు సక్రమంగా చేశారా.. లేదా అని స్థానిక మండల వ్యవసాయాధికారి ఎల్ వై కాంతమ్మతో కలిసి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో 18,136 మంది రైతులు 47,449 ఎకరాలకు సంబంధించి పంటల వివరాలను ఇంతవరకు నమోదు చేసుకున్నారన్నారు. పంట వివరాల నమోదుతో పంటల నష్టపరిహారం, ధాన్యం కొనుగోలు, ఇతరత్రా ప్రభుత్వపరంగా ప్రయోజనాలకు అవసరమన్నారు క్రాప్ ఇన్సూరెన్స్‌లో కూడా అర్హత సాధిస్తారన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ కిరణ్ కుమార్ ఉన్నారు.

## 'కక్షతోనే చంద్రబాబు అరెస్ట్'

**ప్రజాశక్తి -అనకాపల్లి :** నిష్కళంకితుడుగా ఉన్న తెలుగుదేశం అధినేత చంద్రబాబుపై చెడు ముద్ర వేసేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో అరెస్ట్ చేసి, సిఎం జగన్ రెడ్డి కక్ష తీర్చుకున్నారని టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గం కొణతాల వెంకటరావు ఆరోపించారు. శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, ప్రజాస్వామ్యయుతంగా, చట్టబద్ధంగా పనిచేయాల్సిన కొందరు పోలీసు ముఖ్య ఉన్నతాధికారులు, పోలీసులు, జగన్‌రెడ్డి ప్రభుత్వానికి, వైసిపికి ప్రైవేటు సైన్యంలా పనిచేయడం సిగ్గుచేటన్నారు. సమాజంలో పోలీసు వ్యవస్థపై చులకనభావం ఏర్పడేలా కొందరు పోలీసులు వ్యవహరించడం హేయమన్నారు సమావేశంలో కాండ్రేగుల సత్యనారాయణ, బుద్ధ భువనేశ్వర్రావు, కుప్పిలి జగన్, విల్లూరి రమణబాబు పాల్గొన్నారు.

## పెరటి తోట విత్తనాల పంపిణీ

**ప్రజాశక్తి - కశింకోట :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వెలుగు ఆధ్వర్యంలో పెరటితోట కూరగాయల విత్తనాలను లో ఎంపిపి కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, జెడ్‌పిటిసి దంతులూరి. శ్రీధర్ రాజు శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు, పెంటకోట జ్యోతి, నమ్మి మీనా, వాటర్‌వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, ఎపిఒ, ఎం. శ్రీనివాసరావు, సిసిలు, విఒఎలు, డ్వాక్రా మహిళలు హాజరయ్యారు

పెరటి తోటలు విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి

# 25,770 మందికి కాపు నేస్తం లబ్ధి

**ప్రజాశక్తి- అనకాపల్లి :** మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో 18,122 మంది కాపు, తెలగ, బలిజ, వంటరి మహిళ లబ్దిదారులకు రూ.27.18 కోట్లు వై.ఎస్.ఆర్. కాపునేస్తం ఆర్థిక సహాయాన్ని విడుదల చేసిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో రాష్ట్రస్థాయి వైఎస్ఆర్. కాపునేస్తం ఆర్థికసాయం పంపిణీని . ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించగా, ఆ ప్రత్యక్ష ప్రసారాన్ని అధికారులు, లబ్దిదారులు, కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాలులో వీక్షించారు. అనంతరం అనకాపల్లి జిల్లాలోని కాపునేస్తం లబ్దిదారులకు నమూనా చెక్కును అందజేశారు. లబ్దిదారులు ఆర్థిక సహాయం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిఆర్ఒ బి. దయానిధి, వార్డు గ్రామ సచివాలయాల ప్రత్యేక అధికారి మంజుల వాణి, లబ్దిదారులు పాల్గొన్నారు. ఎంవిపి.కాలనీ : విశాఖ జిల్లాకు సంబంధించి 7648 మంది కాపు మహిళలకు వైఎస్ఆర్ కాపు నేస్తం పథకం కింద రూ.11.47 కోట్లు లబ్ది చేకూరింది. జిల్లా కలెక్టరేట్ విసి హాలులో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ మొత్తం తాలూకా మెగా చెక్కును అందజేశారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, బిసి కార్పొరేషన్ ఇడి ఆర్.ప్రసాద్, కె.శ్రీదేవి పాల్గొన్నారు.

అనకాపల్లిలో కాపు నేస్తం చెక్కు అందిస్తున్న జెసి జాహ్నవి

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**ప్రజాశక్తి - కశింకోట :** సమస్యలు పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని ఎంపిపి కలగా లక్ష్మీ గన్నయ్యనాయుడు కోరారు. శనివారం ఎంపిపి అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అధికారులు విధులు సక్రమ నిర్వహణ, విధుల్లో నిర్లక్ష్యం.. ఎక్సైజ్ అధికారులు పనితీరు బాగోలేదని పలువురు ప్రశ్నించారు.. వ్యవసాయానికి విద్యుత్ సరఫరా సమయపాలన లేకుండా ఉందని, లోవోల్టేజీ సమస్య వెంటాడుతోందని పలువురు సర్పంచ్‌లు ప్రశ్నించారు. జెడ్‌పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు కూడా అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు చెప్పిన పనులనే చేయని అధికారులు, సామాన్య ప్రజలకు ఏం చేస్తారో తెలుస్తోందని ఎలక్ట్రికల్ ఎఇని ప్రశ్నించారు ఉగ్గినిపాలెం సర్పంచ్ కలగా గున్నయనాయుడు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పని విధానం బాలేదని. పంచాయతీరాజ్ మండల ఇంజనీర్ కె లక్ష్మణరావుపై మంత్రికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఎక్సైజ్ సిఐ వరుసగా రెండు సమావేశాలకు డుమ్మా కొట్టారన్నారు. సచివాలయం భవనం నిర్మాణ పూర్తి చేసినా బిల్లులు చెల్లించలేదనిఅడ్డాం సర్పంచ్ చేకూరి మహేష్ రాజు ప్రశ్నించారు. వ పూసర్లవీదిలో తాగునీటిలో నలకలు వస్తున్నాయని కశింకోట ఎంపిటిసి నూకరత్నం ప్రశ్నించారు. కార్యక్రమంలో వాటర్ వేస్ అథారిటీ రాష్ట్ర చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్, మండల ఉపాధ్యక్షులుపెంటకోట జ్యోతి శ్రీనివాసరావు, నమ్మి మీనా గణేష్, తహశీల్దార్ గండి సత్యనారాయణ. ఎంపి డిఒ వివి రవికుమార్ పిఆర్ డిఇ సత్యనారాయణ. సిడిపిఒ ప్రభావతి , హౌసింగ్ ఎఇ శ్రీనివాసరావు, ఎపిఒ శివ ఎపిఎం శ్రీనివాసరావు సర్పంచులు మంత్రి జయరజనీ, రెల్లి నాగయమ్మ , కోన అరుణ , నిమ్మదల సోమేశ్వరరావు , హనుమంతు వెంకట లక్ష్మణరావు, ఎంపిటిసి లగిశెట్టి భవానీ పాల్గొన్నారు

మండల సభలో మాట్లాడుతున్న ఎంపిపి లక్ష్మి

## డైట్‌లో ఘనంగా ఇంజినీర్స్‌డే

**ప్రజాశక్తి -అనకాపల్లి :** స్థానిక డైట్ కళాశాలలో 56 వ ఇంజనీర్స్‌డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగం, డైట్ ఐఇ(ఐ) స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దాడి విద్యాసంస్థల చైర్మన్ దాడి రత్నాకర్, భీమిలి ప్రభుత్వ పాలిటెక్నిక్ రిటైర్డ్ ప్రిన్సిపల్, ఇంజనీర్ పివి . శ్రీనివాస రావు పాల్గొని, డైట్ కళాశాలలో ప్రతిష్టించిన భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలతో నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎపిసిటిఈ మిషన్ అమృత్ సరోవర్ ఇంటర్న్‌షిప్ ఫోటోగ్రఫీ ఛాలెంజ్‌లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు సివిల్ విద్యార్థులకు చెరొక రూ.పది వేల నగదు రివార్డ్ అందించారు.

సెమిస్టర్ అకాడమిక్ టాపర్లకు 20 గ్రాముల వెండి మెడల్ బహూకరించారు. వివిధ టెక్నికల్ పోటీలలో విజేతలకు గా మెమెంటోలను బహూకరించారు. సివిల్ ఆఖరి సంవత్సరం సివిల్ విద్యార్థిని సాయి దీపికకు డైట్ బెస్ట్ స్టూడెంట్ ఇంజనీర్ అవార్డు బహూకరించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు, డైట్ ఐఇఐ కన్వీనర్ వై హేమంత్ కుమార్, డీన్ అకాడెమిక్స్ డాక్టర్ కే.పార్వతి పాల్గొన్నారు.

## గాంధీ మ్యాక్స్ నూతన పాలకవర్గం

**ప్రజాశక్తి-అనకాపల్లి :** అనకాపల్లి గాంధీ మార్కెట్ వర్కమెన్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ నూతన పాలక వర్గ డైరెక్టర్ల ప్రమాణస్వీకారం శనివారం జరిగింది. చైర్మన్‌గా పోలిమేర శివ అప్పారావు (మణి), వైస్ చైర్మన్‌గా ఆడారి రమణ బాబు, కోశాధికారిగా రాపేటి రాము, డైరెక్టర్లుగా పెంటకోట త్రినాధ రావు, కొణతాల వెంకట కోటేశ్వరరావు, పోలిమేరవెంకటరావు, ఎల్లపు సత్యనారాయణ, పిల్లా సత్యనారాయణ, కాండ్రేగుల కూర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ పోలిమేర మణి, పాలకవర్గ సభ్యులను వైసిపి అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ అభినందించి, సత్కరించారు.

## వైసిపి మండల అధ్యక్షునికి అభినందన

**ప్రజాశక్తి -అచ్యుతాపురం :** వైసిపి మండల శాఖ అధ్యక్షుడిగా దుప్పుతురు సర్పంచ్ దేశం శెట్టి శంకర్రావు నియమిస్తూ జిల్లా అధ్యక్షులు బొడ్డే ప్రసాద్ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. రెండవసారి మండల శాఖ అధ్యక్షుడిగా నియమింపబడిన శంకరరావుకు పలువురు అభినందించారు.. ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు, డిసిసిబిమాజీ చైర్మన్ సుకుమార్‌వర్మ, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తదితరులు శంకరరావుకు అభినందనలు తెలిపారు

# స్కూల్ గేమ్స్‌లో విద్యార్థుల ప్రతిభ

స్కూల్ గేమ్స్‌లో సత్తా చాటిన వడ్డాది విద్యార్థులు

**ప్రజాశక్తి - వడ్డాది :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఆటల పోటీలు బాలబాలికల విభాగాల్లో శ్రీ కోవెల అప్పన్నదొర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అండర్ 14 17 విభాగాల నుండి బాలికల ప్రతిభ కనబరిచారు అండర్ 17 విభాగం నుండి కబడ్డీలో జి ధనలక్ష్మి పి చంద్రిక వి నిర్మల, వాలీబాల్‌లో వి దీపిక, లాంగ్ జంప్, షాట్ పుట్ ప్రథమ స్థానం, రమ్య ఎన్.వరలక్ష్మి లాంగ్ జంప్ జి నాగలక్ష్మి ద్వితీయ స్థానం సంపాదించారు. అండర్ 14 విభాగం నుండి 100 మీటర్ల లాంగ్ జంప్‌లో తేజస్విని ప్రథమ స్థానం, 700 మీటర్లలో హేమ, అండర్ 17 బాలుర విభాగంలో వాలీబాల్ నుండి వై రుత్విక్. పి..రైన కబడ్డీలో కె మధు కె మణికంఠ ఖోఖో త్రోబాల్ టెన్నికాయిట్ నుండి జె సాయి చైతన్య షటిల్ నుండి దుర్గారావు బి భార్గవ్, షార్ట్ పుట్‌లో ప్రథమస్థానం కె మధు ద్వితీయ స్థానం కె మధు లాంగ్ జంప్ 300 మీటర్లలో టీ చక్రి గెలుపొందారు అండర్ 14 బాలుర విభాగం నుండి డి ఉదయ్ కుమార్ మండల స్థాయి నుండి నియోజకవర్గం స్థాయికి ఎంపికయ్యారు సత్తాచాపిన విద్యార్థులను ఇన్‌చార్జి హెచ్ఎం వెంకటరావు, పిడి నరసింగరావు ఇతర సిబ్బంది తోటి విద్యార్థులు అభినందించారు

### రేంజర్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

**సబ్బవరం.:** మండలంలోని రేంజర్స్ డిఫెన్స్ కాలేజీ విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడల పోటీకి ఎంపికయినట్లు ప్రిన్సిపాల్ పోతల సత్యనారాయణ తెలిపారు..చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అండర్-19 జిల్లాస్థాయి క్రీడల్లో ఇంటర్ సెకెండియర్ విద్యార్థులు నితీష్ కుమార్, కిరణ్,ఓం ప్రకాష్, సాయి కబడ్డీలో ప్రతిభ కనబరిచి, జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు.త్రోబాల్ పోటీల్లో ఓం ప్రకాష్, యశ్వంత్ పథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు. జూనియర్ బాలికల విభాగం త్రోబాల్ క్రీడలో ఇందు ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. విద్యార్థులను కళాశాల సిబ్బంది సూర్యప్రకాష్, లక్ష్మీ, మీనాక్షి పిడి వెంకటేష్, సుబ్రహ్మణ్యం అభినందించారు.

**బుచ్చయ్యపేట :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తురకలపూడి సీతయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఆటల పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజాం..విద్యార్థులు ప్రతిభ చూపారు. అండర్- 17 బాలుర్ల విభాగంలో వాలీబాల్, కబడ్డీ, అండర్ -14 బాలురు కబడ్డీ, రన్నింగ్200 మీటర్స్, 400 మీటర్స్, షాట్ పుట్‌లో మొదటి స్థానంలో నిలిచారు. అండర్-17 బాలికల విభాగంలో 100 మీటర్స్ రన్నింగ్‌లో సెకండ్, డిస్కస్ త్రోలో ఫస్ట్ ప్లేస్, షార్ట్ పుట్ సెకండ్, అండర్-14 బాలికల కబడ్డీలో ద్వితీయ స్థానం.. డిస్కస్ త్రోలో ఫస్ట్,సెకండ్ స్థానాల్లో నిలిచారు.

రైఫిల్ షూటింగ్‌లో ప్రతిభ కనబరిచిన సంస్కృతి స్కూల్ విద్యార్థులు

### రాష్ట్రపోటీలకు రైఫిల్ షూటింగ్ జట్ల ఎంపిక

**పరవాడ:** సంస్కృతి గ్లోబల్ స్కూల్‌లో జిల్లాస్థాయి రైఫిల్ షూటింగ్ ఎంపిక పోటీలను ప్రిన్సిపల్ సీతాలక్ష్మి శనివారం ప్రారంభించారు. డిఇఒ ఆదేశాలు మేరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీస్ టి.నాగేశ్వరరావు, ఎం.వి.నాగేశ్వరరావు, పి.సూరిబాబు, ఆధ్వర్యంలో డి. నర్సింహా మూర్తి పర్యవేక్షణ లో ఉమ్మడి జిల్లా స్థాయి రైఫిల్ షూటింగ్ అండర్ -14 అండర్ -17 బాలబాలికల ఎంపికను నిర్వహించారు రాష్ట్ర స్థాయికి వెళ్లే వారినికోచ్‌లు రామ్మోహన్, మనీష్, బషీర్, రాజేష్,స్పోర్ట్స్ డైరెక్టర్ మధుబాబు ఎంపిక చేశారు. ఎంపికైన వారిలో బాలుర జట్టులో సుందరామిరెడ్డి, సురేంద్ర, డేనియల్, చరణ్, అఖిల్, శ్రీమహిత్, జాయేంద్ర, గగన్, భానుప్రకాష్, సంజయ్, జయప్రకాష్, కార్తీక్, తరుణ్, అక్షయ్, దేవన్, సాయిరవి, మహేష్, బాలికల జట్టుకు మనస్వి, లీలాన్విత, సౌజన్య, హర్షతేజస్వి, వైష్ణవి,హరిత, గాయత్రి, త్రిషకార్తీక, తన్మయి లను పాఠశాల సిఈఒ కె.నిశాంత్ ఎంపికయ్యారు.

# కొనసాగిన టిడిపి నిరసనలు

నర్సీపట్నంలో మాట్లాడుతున్న అయ్యన్న

**ప్రజాశక్తి-యంత్రాంగం: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో టిడిపి నేతలు నిరసనలు కొనసాగించారు. తక్షణమే చంద్రబాబును విడుదల చేయాలని నినాదాలు చేశారు.**

**నర్సీపట్నం టౌన్:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు చింతకాయల అయ్యన్న పాత్రుడు ఆధ్వర్యంలో మేము సైతం బాబుతోనే నిరసన దీక్ష శిబిరం ప్రారంభం చేసారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రధాన కార్యదర్శి విజయ్, కౌన్సిలర్లు పద్మావతి, రాజేష్‌లు సంతకాల సేకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో యువతకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. తెలుగుదేశం జిల్లా పరిశీలకులు బొత్స విజయ కుమార్, జడ్పిటిసి రమణమ్మ పాల్గొన్నారు.

**కోటవురట్ల** మండల కేంద్రంలో శనివారం నిరసన చేపట్టారు మండల పార్టీ అధ్యక్షులు జానకి శ్రీను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆమె మాట్లాడుతూ, జైల్లో నుంచి పైశాచిక ఆనందం పొందుతున్న జగన్మోహన్ రెడ్డికి రానున్న రోజుల్లో ప్రజలే తెగిన బుద్ధి చెబుతారన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాశీనాయుడు, నక్కపల్లి పార్టీ అధ్యక్షులు వెంకటేష్, రాయవరం పార్టీ అధ్యక్షులు అబద్ధం, పాయకరావుపేట పార్టీ అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, వినోద్ రాజు, వెంకట్ రాజు, వేచరపు జనార్ధన్, పి సూర్యారావు, సూర్య ప్రకాష్, మండల తెలుగు యువత అధ్యక్షులు తిరుమలరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నర్సీపట్నం టౌన్:** చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ మండలంలో ధర్మసాగరం గ్రామంలో జడ్పిటిసి సుకల రమణమ్మ ఆధ్వర్యంలో గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

**అనకాపల్లి** : చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ జీవీఎంసీ విలీన గ్రామం సిరిసపల్లిలో చేపట్టిన దీక్షలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు రిలే నిరాహారదీక్షలకు జనసేన నాయకులు సంఘీభావం ప్రకటించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బాలాజీ, కాయల మురళి, జోగినాయుడు, సురేంద్ర, బొద్దపు ప్రసాద్, శిరసపల్లి సన్యాసిరావు పాల్గొన్నారు.

**కె.కోటపాడు :** మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కెకోటపాడు లో నిరాహార దీక్ష చేపట్టారు. మాడుగుల నియోజకవర్గ ఇన్చార్జి పివిజి కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు, పాల్గొన్నారు. మూడు రోడ్ల జంక్షన్ వద్దకు ఊరేగింపుగా వెళ్లి టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాల వేశారు.కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రొంగళి మహేష్, కసిరెడ్డి అప్పలనాయుడు బండారు నరసింహనాయుడు పాల్గొన్నారు.

**చోడవరం** : చోడవరంలో శనివారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ సంఘీభావం తెలిపారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్య బాబు, మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎంఎస్ రాజు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ జి వెంకట సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి కనిశెట్టి సన్యాసిరావు పాల్గొన్నారు.

**కశింకోట** : తెలుగు యువత నాయకులు కాండ్రేగులు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు మండల టిడిపి అధ్యక్షుడు కాయలు మురళీ, గొంతుని శ్రీనివాసరావు, ఉగ్గిని రమణమూర్తి , వేగి గోపి కిష్ట పెంటకోట రాము సిదిరెడ్డి శ్రీనివాసరావు నైనంశెట్టి రమణ రావు, పంచదార్ల సూరిబాబు, సిదిరెడ్డి సూర్యనారాయణ, జె్రిపోతల నూకి నాయుడు ,తాకాశి కిష్ట, ఉల్లింగల రమేష్ కొంతం ఈశ్వరమ్మ పెంటకోట సుబ్బలక్ష్మి పాల్గొన్నారు

**కశింకోట** : తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలంలోని చింతలపాలెం జాతీయ రహదారి పక్కన టిడిపి రిలే నిరాహారదీక్షలు ఆదివారం నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రొక్లెయినర్‌తో స్థలాన్ని బాగుచేయించి వేదిక సిద్ధం చేశారు. మాజీ సర్పంచ్ కర్రి దుర్గునాయుడు జెర్రిపోతల నూకి నాయుడు, నారిపల్లి ప్రసాద్, బుదిరెడ్డి చిట్టి బాబు, తెరపల్లి శ్రీనివాసరావు, గొంతిన నూకరాజు పాల్గొన్నారు

**పరవాడ** : చంద్రబాబు అరెస్ట్‌ను టిడిపి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. మాజీ మంత్రి బండారు సత్యన్నారాయణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెన్నెలపాలెం జంక్షన్‌లో శ్రీ పంచముఖ అంజనేయ స్వామికి ప్రత్యేకపూజలు చేశారు. మండల టిడిపి అధ్యక్షులు వియ్యపు చిన్న, రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పల నాయుడు, మాజీ జెడ్పిటిసి పైల జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పల నాయుడు, టిడిపి బీసీ సెల్ సెక్రెటరీ అట్ట సన్యాసి అప్పారావ, గొర్లి కనకా రావు, మేడి శెట్టి బాలాజీ నాయుడు, గొర్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

**అనకాపల్లి:** చంద్రబాబు విడుదల కోరుతూ ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో నాగ దుర్గమ్మ కోవెల, లక్ష్మీ గణపతి ఆలయంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్వరరావు ఆధ్వర్యంలో మోకాళ్లపై నిరసన తెలిపారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు, సూరే సతీష్, కోట్ని రామకష్ణ, బొడ్డేడ మురళి, మల్ల శివన్నారాయణ, విల్లూరి రమణబాబు, మల్ల గణేష్, ఆళ్ల రామచంద్రరావు, అండి బోయిన శేషు, బుద్ధ శ్రీనివాసరావు, కుప్పిలి జగన్మోహన్, కాండ్రేగుల సత్యనారాయణ, చదరం శివ, షేక్ ఖాదర్ వలీ, కర్రి మల్లేశ్వరరావు, మారిశెట్టి శంకర్రావు, బుద్ధ భువనేశ్వరరావు, కాండ్రేగుల రవీంద్ర, బుద్ధ మహాలక్ష్మి నాయుడు, కాయల ప్రసన్న లక్ష్మి, బీసెట్టి హేమ, కూరాకుల భారతి, వేదుల సూర్యప్రభ పాల్గొన్నారు.

**గోపాలపట్నం :** చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యాన శనివారం టిడిపి నాయకులు పార్టీ కార్యాలయం నుంచి గోపాలపట్నం బిఆర్‌టిఎస్ ప్రధాన రహదారిలో కాగడాలతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పరిశీకులు రంగనాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శుభ్రం చేసిన ప్రజా ప్రతినిధులు,అధికారులు

## తీరంలో పారిశుధ్య పనులు

**ప్రజాశక్తి -నక్కపల్లి:**మండలంలోని మత్స్యకార గ్రామమైన రాజయ్య పేట సముద్ర తీరంలో శనివారం ఉదయం స్వచ్ఛ సాగర్ - సురక్షిత సాగర్ కార్యక్రమంలో భాగంగా తీరాన్ని పరిశుభ్రత చేసారు.సర్పంచ్ పిక్కి అప్పల నరస ,జడ్పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ, మెరైన్ సిఐ నారీమణి, ఎస్ఐలు రత్న శేఖర్, రమణ, సైంటిస్ట్ డాక్టర్ శ్రీనివాసరావు, సత్యనారాయణ, పలువురు అధికారులు, మత్స్యకార నాయకులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు కలిసి సముద్ర తీరాన్ని పరిశుభ్రత చేశారు. సముద్రతీరంలో ఉన్న చెత్త ,ప్లాస్టిక్, పర్యావరణానికి హాని కలిగించే వ్యర్థ పదార్థాలను తొలగించారు. సముద్ర తీర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉండే విధంగా చూసే బాధ్యత మనందరి పైన ఉందన్నారు. తీర ప్రాంత శుభ్రత పై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, మత్స్యకార నాయకులు పిక్కి కామేశ్వరరావు, పిక్కి సత్తియ్య, వాసుపల్లి శివ, పిక్కి రాంబాబు, పిక్కి కోదండరావు, పిక్కి స్వామి, పిక్కి గంగరాజు, వాసుపల్లి నూకరాజు, రాంబాబు, దేవుడు, అప్పలరాజు, రాజు, ప్రసాద్, పిక్కి తాతలు పాల్గొన్నారు.

బ్యాగ్‌లను పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయుడు

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**ప్రజాశక్తి-రోలుగుంట:**మండలంలోని ఆర్ల పంచాయతీ పిత్రుగడ్డ గ్రామంలో ఇటీవల ప్రారంభమైన ఓపెన్ స్కూల్‌లో విద్యార్థులకు ఉపాధ్యాయులు శనివారం బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వాలంటరీ టీచర్ బనికల సురేష్ కుమార్ పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవాలకు ఏర్పాట్లు

**ప్రజాశక్తి -నక్కపల్లి:**మండలంలోని ఒడ్డిమెట్ట గ్రామంలో లక్ష్మీ గణపతి దేవస్థానంలో గణపతి నవరాత్రుల మహోత్సవములు ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నరిశే వెంకటేశ్వరరావు, అర్చకులు గోపాలకృష్ణ తెలిపారు. ఈనెల 18 నుండి 26 వ తేదీ వరకు గణపతి నవరాత్రుల మహోత్సవములు నిర్వహించ నున్నట్లు తెలిపారు.ఈ నెల 18న సోమవారం వినాయక చవితి సందర్భంగా స్వామిని దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రానున్నారని, ఇందుకుగాను ఇబ్బందులు కలగకుండా క్యూ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 19న పత్రి పూజ, 20న పంచామృత అభిషేకము, 21 న సహస్రార్చన, 22 న కుంకుమ పూజలు, 23న బిల్వార్చన, 24న సరస్వతీ పూజ 25న ఏకాహం, 26న స్వామీ ఊరేగింపు వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

పంపిణీ చేస్తున్న సర్పంచ్

## పౌష్టికాహారం పంపిణీ

**ప్రజాశక్తి -రావికమతం:**ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు, బాలింతలు, ప్రీ స్కూల్ విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కవగుంట సర్పంచ్ దాసరి సూర్యకుమారి తెలిపారు. బాలింతలకు అంగన్వాడి కేంద్రంలో పౌష్టిక ఆహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పౌష్టికాహారాన్ని ఉపయోగించడంతో గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండటంతో పాటు వారికి పుట్టిన పిల్లలు కూడా దృఢంగా, ఉంటారన్నారు. ల్లిపాలు పిల్లలకు చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జి వెంకటలక్ష్మి, రమణమ్మ పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ :**పట్టణంలో పలు ప్రాంతాలలో శనివారం మట్టి వినాయక ప్రతిమలను లయన్స్ క్లబ్ నవ్య, రోటరీ క్లబ్ తదితర స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. స్థానిక మహారాజ హోటల్ సమీపంలో లయన్స్ క్లబ్ నవ్య నర్సీపట్నం ప్రెసిడెంట్ జి.చంద్ర రాజు (చందు), వైస్ ప్రెసిడెంట్ కుప్పిలి శ్రీనివాసరావు (స్వామి)లు మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా అందజేశారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో లక్ష్మి గణేష్ హోమ్ నీడ్స్, రామా పెయింట్, లలిత స్టోర్ ప్రాంతాల్లో సుమారు 2000 విగ్రహాలు పంపిణీ చేశారు.శారదనగర్ 16వ వార్డులో శాంతినికేతన్ స్కూల్లో స్కూల్ ప్రిన్సిపల్ శిరీష, వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి మట్టి విగ్రహాలను అందజేశారు.

**చీడికాడ:**మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు మట్టితో వినాయక విగ్రహాలను అందజేశారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ, మట్టి విగ్రహాలను పూజించాలన్నారు.

**సీతమ్మధార :** జివిఎంసి 44వ వార్డు పరిధి నందగిరినగర్ ఏరియాలో వార్డు కార్పొరేటర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యాన శనివారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. వార్డు వైసిపి యువ నాయకులు బాణాల తరుణ్‌కుమార్ విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా బాణాల తరుణ్‌కుమార్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో ఇజ్జు సీతారాములు, మహదాస్యం గోపి, పి.గోపి, పెద్ద అప్పారావు, పి.వెంకట్, రమణరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాలను అందజేస్తున్న తరుణ్‌కుమార్

## ఎరువుల వినియోగంపై అవగాహన

**ప్రజాశక్తి- చీడికాడ:** మండలంలోని తురువోలు గ్రామంలో వరి సాగు, ఎరువుల వినియోగంపై రైతులకు గ్రామ వ్యవసాయ అధికారిని కృష్ణవేణి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ, వరి సాగులో అమోనియం, పొటాషియం, డిఏపిల ఉపయోగించాలని, యూరియా మోతాదు తగ్గించాలని ఆమె తెలిపారు. దీంతో మట్టి గుల్ల బారి దిగుబడి శాతం పెరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ పి.శ్రీధర్, ఏవో పి.విజేత, ఏఈ ఓ.సాయి వాణి. గ్రామ వ్యవసాయ సహాయకులు చందన, రైతులు పాల్గొన్నారు

అవగాహన కల్పిస్తున్న అధికారులు

## బాధిత కుటుంబానికి అనిత పరామర్శ

**ప్రజాశక్తి-నక్కపల్లి:**మండలంలోని ఉపమాక పంచాయతీ శివారు సారిపల్లిపాలెం గ్రామానికి చెందిన కిల్లాడ నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందారు.ఈ మేరకు శనివారం మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పార్టీ నాయకులతో కలిసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడు భార్య పద్మ, పిల్లలు, తల్లిదండ్రులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ నాయకులు కురుందాసు నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఓదారుస్తున్న మాజీ ఎమ్మెల్యే అనిత

# కరువు సహాయక చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-నక్కపల్లి:వర్షాభావ పరిస్థితుల ప్రభావంతో వరి చేను ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, అనకాపల్లి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి కరువు సహాయక చర్యలు ఆరంభించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. మండలంలోని ఉద్దండపురంలో శనివారం రైతులతో కలిసి ఎండిపోయిన వరినారు మడులు, ఓడిచిన వరి నాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం.అప్పలరాజు మాట్లాడుతూ, అనకాపల్లి జిల్లాలో 2023 ఖరీఫ్ లో 2.04 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు నమోదు కావాల్సి వుండగా, నేటికి 1.13 లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు నమోదయ్యాయని, ఇందులో ప్రధానంగా వరి సాగు విస్తీర్ణం 1.36 లక్షల ఎకరాలకు 91,777 వేల ఎకరాల్లో వరి సాగైందని, నక్కపల్లి మండలంలో 5,125 ఎకరాలలు సాధారణ విస్తీర్ణం కాగా, కేవలం 1250 ఎకరాల్లో మాత్రమే వరి నాట్లు పడ్డాయన్నారు.వర్షాభావ పరిస్థితుల ప్రభావంతో సాగైన వరిలో అధికభాగం పంట ఎండిపోతోందన్నారు. ఉడుపులకు పనికిరానంతగా వరి ఆకు ఎండిపోయిందన్నారు. జలాశయాల మరమ్మతులు, నిర్వహణ చేయక పోవడంతో వాటి పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందించలేని పరిస్థితివుందని,తాండవ, పెద్దేరు, కోనాం, రైవాడ జలాశయాల కింద 75వేల ఎకరాల వరి ఆయకట్టులో 48,447వేల ఎకరాల్లో మాత్రమే వరి సాగైందన్నారు.జిల్లాలో జూన్ 1 నుంచి సెప్టెంబర్ 14 వరకు సాధారణ వర్షపాతం 564.5 మిల్లీమీటర్లు నమోదుకావాల్సివుండగా, 489.5 మిల్లీమీటర్లు నమోదయిందని,24 మండలాల్లో 10 మండలాల్లో వర్షపాతం లోటువుందన్నారు. కరువు తీవ్రత దృష్ట్యా ఆయా ప్రాంత పరిస్థితులను ఆధారంగా స్వల్ప కాలిక పంటలకు అవసరమైన విత్తనాలు విరివిగా రైతులకు ఉచితంగా అందజేయాలని కోరారు. చెక్ డ్యాంలు, గేట్లు మరమ్మత్తులు చేపట్టాలని, కాలువల్లో తుప్పలు, పూడికలు తీయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పి.నానాజీ, టి.లక్ష్మణరావు, ఎం.సాయిబాబు, పి.జమీలు, పి.బాబూరావు, కె.శ్రీను, పి.ఆనందరావు, పి.సూరిబాబు, పి.అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎండిన పంటను పరిశీలిస్తున్న అప్పలరాజు, నాయకులు

వినతిపత్రం ఇస్తున్న జగ్గునాయుడు, నాయకులు

## పోలీస్ కమిషనర్‌ను కలిసిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కలెక్టరేట్:విశాఖకు నూతనంగా వచ్చిన పోలీస్ కమిషనర్‌ను సిపిఎం, సిఐటియు నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, పబ్లిక్ సెక్టార్ కో - ఆర్డినేషన్ కమిటీ కో - కన్వీనర్ ఎస్. జ్యోతీశ్వరరావు, సిఐటియు కార్యదర్శి బి.జగన్, కోశాధికారి ఎం.సూరీడు సిపిని కలిసిన వారిలో వున్నారు. ఈ సందర్భంగా స్టీల్‌ప్లాంట్ పోరాటం గురించి సిపికి నాయకులు వివరించారు.

మేయర్‌ను కలిసిన అసోసియేషన్ సభ్యులు

## పెండింగ్ బిల్లులు త్వరలో చెల్లింపు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసిలో కాంట్రాక్టర్లకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను త్వరలో చెల్లిస్తామని మేయర్ గొలగాని హరివెంకట కుమారి హామీ ఇచ్చారు. ఇటీవల ఎన్నికైన జివిఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శనివారం ఉదయం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. పెండింగులో ఉన్న బిల్లులు, ఇఎండి, ఎఫ్ఎస్‌డి, ఎఎస్‌డి చెల్లింపులు జరపాలని కోరారు. దీనికి ఆమె సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఛైర్మన్ రొంగలి జగన్నాధం, అధ్యక్షులు గొంప చంద్రమౌళి, కన్వీనర్ రాజన వెంకటరావు, కార్యదర్శి రంధి సాధురావు, ఉపాధ్యక్షులు పియస్.ప్రసాద్, బి.రామానాయుడు, యమ్.సంజీవరెడ్డి, జి.దేముడు సలహాదారులు పైలా కృష్ణారావు, సిహెచ్.ప్రసాద్, బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## ఎస్ఎఫ్ఎస్ పూర్వ విద్యార్థుల సేవాగుణం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : పూర్వ విద్యార్థుల సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎస్ఎఫ్ఎస్ స్కూల్ కరస్పాండెంట్ రెవ ఫాదర్ కెవి జోసెఫ్ అన్నారు. ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌కు ఏభై సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యాన ఫస్ట్ బ్లడ్ బ్యాంకు సహకారంతో శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. దాదాపు నూటా ఏభై మంది పూర్వ విద్యార్థులు రక్తదానం చేశారు. వారిని ప్రిన్సిపాల్ రెవ ఫాదర్ పి.మనోజ్ అభినందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ప్రసాద్, డాక్టర్ మురళీధర్, టి.అనిల్ కుమార్, ఎస్.వినోద్, డాక్టర్ ఎస్.నరేష్, రాయల శ్రీనివాస్ మాట్లాడుతూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టే ఆలోచనలో ఉన్నామన్నారు. స్వర్ణోత్సవాల సందర్భంగా తమకు విద్య బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి గౌరవిస్తామని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు గోవిందరాజులు, అరిసి జాన్, జోసెఫ్ పాల్గొన్నారు.

## ఫ్లోరైడ్ నీరే ప్రజలకు దిక్కు

- ప్రజల ప్రాణాలతో చెలగాటం తగదు
-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గోవిందరావు

ప్రజాశక్తి-రోలుగుంట:పది రోజులుగా రోలుగుంట మండలం కేంద్రంతో పాటు ఎనిమిది గ్రామాల ప్రజలకు ఫ్లోరైడ్ నీరే దిక్కు అయిందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గోవిందరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ, రోలుగుంట మండల కేంద్రంతో పాటు నిండుగొండ, కె.నాయుడుపాలెం, కొవ్వూరు, ఎన్.కొత్తూరు, అంట్లపాలెం, రాజుపేట., మునిపెల్లి, గొల్లపేట ఎనిమిది గ్రామాల్లో సుమారు 18 వేల మంది జనాభా ఫ్లోరైడ్ గ్రామాలుగా గుర్తించారన్నారు. ప్రభుత్వం రక్షిత తాగునీరు అందించేందుకు 2004 సంవత్సరంలో 3.5 కోట్ల నిధులతో భారీ ప్రాజెక్ట నిర్మించారని, జానకిరాంపురం పరాహనది మూడు బావులు తవ్వించారన్నారు. అక్కడి నుండి రోలుగుంటలో నిర్మించిన లక్ష లీటర్ల సామర్థ్యం ఉన్న భారీ ట్యాంకు పైపులైన్ ద్వారా అందించాలని సంకల్పించారని చెప్పారు. పథకంలో తరచూ మోటార్ రిపేర్ కావడంతో నెలలో పది రోజులు తప్ప మిగతా సమయంలో దిక్కుతోచని స్థితిలో ఫ్లోరైడ్ నీరు తాగాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఫ్లోరైడ్ బాధితులకు న్యాయం చేయాలని కోరారు. లేకుంటే ఈ నెల 27వ తేదీన మండల అభివృద్ధి కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## వ్యాధిగ్రస్తునికి చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: మున్సిపాలిటీ 27వ వార్డ్ శివపురం చెందిన కర్రీ మోహిత్ గొంతుకు సంభందించిన వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతున్నాడు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే గణేష్ సిఎం సహాయ నిధి ఐదు లక్షల ముప్పై వేల చెక్కు ను బాధితకుటుంబాలకు అందజేశారు.

# జిల్లా స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలోవిశాఖపట్నం ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో నక్కపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం లో అంతర్ పాఠశాల హాకీ పోటీల జిల్లా జట్లు ఎంపిక పోటీలను ప్రారంభించారు. నక్కపల్లి ,యలమంచిలి, విశాఖపట్నం, పెందుర్తి, ధర్మవరం, సింహాచలం నుండి క్రీడాకారులు పాల్గొన్నారు . అండర్ 14 బాయ్స్ 4టీమ్‌లు, అండర్ 14 గర్ల్స్ 4టీమ్ లు, అండర్ 17 బాయ్స్ 5టీమ్ లు పాల్గొన్నాయి. విన్నర్స్ గా అండర్ 14 బాయ్స్ నక్కపల్లి, రన్నర్స్ గా యలమంచిలి, అండర్ 14 గర్ల్స్ విన్నర్స్ గా నక్కపల్లి, రన్నర్స్ గా ధర్మవరం,అండర్ 17 బాయ్స్ విన్నర్స్ గా విశాఖపట్నం, రన్నర్స్ గా యలమంచిలి, అండర్ 17 గర్ల్స్ ప్రాబుల్స్ గా నిలిచాయి .ప్రథమ, ద్వితీయ స్థానాలకు ఎంపిక చేశారు. క్రీడాకారులందరూ మంచి ప్రతిభ కనబరచడంతో విశాఖ ఉమ్మడి జిల్లా టీమ్‌కు ఎంపిక చేయడం జరిగింది. డిఈఓ వెంకట లక్ష్మి, ఎంపిపి రత్నం, సర్పంచ్ జయరత్న కుమారి చేతులు మీదుగా బహుమతి ప్రదానం చేశారు. ఇక్కడ ఎంపిక చేసిన బాల బాలికల టీమ్ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల హాకీ పోటీలలో పాల్గొంటారని విశాఖపట్నం , అనకాపల్లి జిల్లా స్కూల్ గేమ్ కార్యదర్శి టి. నాగేశ్వరావు, ఎం.వి నాగేశ్వరావు, హైస్కూల్ హెచ్ఎం రాణి లలిత తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరేష్ , పీడీ లు, బియస్ హాకీ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, కార్యదర్శి తాతాజీ, మాజీ సర్పంచ్ కల్పన, కోచ్ రాంబాబు, రామచంద్రరావు, నానాజీ ,రంజిత్ ,ప్రసాద్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు .

తరలి వచ్చిన హాకీ క్రీడాకారులు

## 'మత్స్య సహకార' కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని ఏఎల్‌పురం గ్రామంలో శనివారం ఏఎల్‌పురం శ్రీవీరాంజనేయ మత్స్య సహకార సంఘం ఎన్నిక జరిగింది. అధ్యక్షుడుగా సింగిడి కొండబాబు, కార్యదర్శిగా ఆబోతు శ్రీనివాసరావు, డైరెక్టర్లుగా ఆబోతు పెద్దరాజు, విష్ణుమూర్తి, సోమేశ్వరరావు, దలాయి రవి, ఆబోతు రాజు, బేరా లోవరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నర్సీపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిటికెల భాస్కరనాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భాస్కర్‌నాయుడును శాలువతో సత్కరించారు.

అభినందిస్తున్న సభ్యులు

సమావేశంలో చిరంజీవి తదితరులు

## దళితులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:మండలంలో వేమగిరి గ్రామంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యమ్ సత్యనారాయణ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దళిత రక్షణ యాత్రలు జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీలు అన్ని స్థాయిలో ఏర్పాటు చేసి రెగ్యులర్గా సమావేశం నిర్వహించాలన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయడమే కాకుండా ప్రతి దళిత కుటుంబానికి రెండు ఎకరాల భూమి ఇవ్వాలన్నారు. కోనేరు రంగారావు సిఫార్స్ అమలు చేసి విద్యుత్ పథకాన్ని 3 యూనిట్లు కొనసాగింపు చేయాలన్నారు. ఉపాధి పథకం కింద ప్రతి కుటుంబానికి రెండు వందల రోజుల పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రతి జిల్లాలో యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కోళ్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

## పెరటి కోళ్లు పంపిణీ

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని డ్వాక్రా మహిళలకు సెర్ప్ ఆధ్వర్యంలో శనివారం పెరటి కోళ్లను జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెరటికోళ్ల పెంపకంతో ఆదాయం సమకూరుతుందన్నారు. మండలంలో 50 యూనిట్ల కోళ్ళు అందజేస్తున్నామన్నారు. ఈ కోళ్లను బాగా సంరక్షించుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం మంగ, తదితరులు పాల్గొన్నారు.ఏఎల్‌పురంలో సెర్ప్ ఆధ్వర్యంలో పెరటి కోళ్లను గ్రామ సర్పంచ్, వైసిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిసి అప్పలనాయుడు, విఓఎ రామారావు, రమణ, వరలక్ష్మీ, రమాదేవి, నాగలక్ష్మీ పాల్గొన్నారు.

పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

## నూతన పింఛన్లు అందజేత

ప్రజాశక్తి-గొలుగొండ:ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి అర్హత గల వారందరికి పింఛన్లు అందజేస్తున్నారని వైస్ ఎంపిపి జక్కు నాగమణి అన్నారు. వైయస్సార్ పించను కానుక పథకంలో భాగంగా మండలంలోని జోగుంపేటలో నూతనంగా మంజూరైన 13 పింఛన్లను శనివారం వైస్ ఎంపిపి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జోగుంపేట సర్పంచ్ జువ్వల లక్ష్మీ, మండల అధికార ప్రతినిధి జక్కు అప్పలస్వామి నాయుడు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.